# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - శనివారం 14 మార్చి 2026 | సంపుటి: 10 | సంచిక: 69 | పేజీలు: 8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


## సీఈసీ అభిశంసనకు నోటీసులు




2

## అవసరం లేకపోతే గ్యాస్ బుక్ చేయొద్దు



2





### పశ్చిమాసియాలో బీభత్సం

# భీకర దాడులు



### ఇరాన్ నగరాల్లో భారీ పేలుళ్లు

- అమెరికా విమాన వాహక నౌకపైకి ఇరాన్ క్షిపణుల దండు
- కుప్పకూలిన అమెరికా రీఫ్యూయలింగ్ ఫ్లైట్
- ఆరుగురు అగ్రరాజ్య సైనికుల మృతి!

పశ్చిమాసియాలో యుద్ధం మరింతగా ముదురుతోంది. పరస్పర దాడులతో ఇరాన్, దాని సమీప ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. గురు,శుక్రవారాల్లో అమెరికాకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలపై ఇజ్రాయెల్ బాంబు దాడులు చేసింది. అయినా, ఆందోళన కారులు వెనక్కి తగ్గకపోవడం గమనార్హం. మరో పక్క ఇరాన్ కూడా శత్రు వర్గాలపై విరుచుకుపడుతూనే ఉంది. అమెరికాకు చెందిన అగ్ర శ్రేణి విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై క్షిపణులతో దాడులు చేసి దాన్ని ధ్వంసం చేసింది. అయితే, ఇదంతా ఏం లేదు అని అమెరికా సైనిక వర్గాలు ప్రకటించాయి. మరో పక్క, అమెరికాకు చెందిన రీఫూయలింగ్ విమానాన్ని కూడా ఇరాన్ అనుకూల సంస్థ ఇరాక్‌లో కూల్చివేసింది. ...వార్తలు 2లో

### ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు

## ఇరాన్‌తో భారత్ చర్చలు!

2

# అన్నదాత సుఖీభవ!

## 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్లు

**రైతన్నే దేశానికి వెన్నెముక... రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం... అందుకే అన్నదాత ఖాతాల్లోకి నేరుగా 20 వేల రూపాయలను జమ చేశారు...ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్లు వేశామని, వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందిస్తామని సీఎం తెలిపారు.**





**గన్నవరం, అమరావతి, మార్చి13 మనం ప్రత్యేక ప్రతినిధి:** ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతి నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు రూ.2,670 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపు కంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ. 1,874 కోట్లు విడుదల చేశాం.' మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.8,985 కోట్లు జమ చేశాం. వచ్చే వారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం వల్ల అరటి, ...మిగతా 2లో

### ఉమ్మడి రాష్ట్ర మాజీ డీజీపీ

## హెచ్‌జే దొర కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం నిమ్స్‌లో డయాలసిస్ చేయించుకుని ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్రూమ్ లోపడిపోయారు. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్సుకు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ...వివరాలు 5లో

**రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు సంతాపం**

## సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ

### ప్రజల అవగాహన కోసం 24 రకాల సైబర్, ఆర్థిక నేరాలపై 24 షార్ట్ ఫిలింలు

### విశాఖ పోలీసులు రూపొందించిన షార్ట్ ఫిలింలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**అమరావతి, మార్చి 13,(మనం ప్రతినిధి):** సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం రాత్రి జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ...మిగతా 2లో



## అన్ని బీసీ కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

- తొలి తెలుగు కవయిత్రి మొల్ల ఎందరికో స్ఫూర్తి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం
- శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

మొల్లమాంబకు ఘన నివాళులర్పించిన మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర

**విజయవాడ,మార్చి, ,13,(మనం బ్యూరో):** బీసీ లలోన్ని అన్ని కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. విజయవాడలోని ...మిగతా 2లో



### రైతన్నల ఖాతాల్లోకి

## ఆర్థిక భరోసా

### మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు,అమరావతి,మార్చి,13,(మనం న్యూస్):** నేలమ్మ నుదుట స్వేద బిందువును తిలకంగా దిద్ది లోకానికి ఆకలి తీర్చే త్యాగమూర్తి రైతన్న అని మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న తాలుకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' పథకం ద్వారా కేంద్ర వాటా (22వ విడత) రూ.2000, రాష్ట్ర వాటా రూ.4000 లు కలిపి మొత్తంగా 2025-26 సంవత్సరానికి గానూ 19,368 మంది రైతులకు ఒక్కొక్కరి రూ.6000 చొప్పున రూ.10.75 కోట్ల మూడో విడత ఆర్థికసాయాన్ని నియోజకవర్గ రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్ నిధులు విడుదల సందర్భంగా గౌహతి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడే కార్యక్రమాన్ని, అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడే కార్యక్రమాన్ని ...మిగతా 2లో

### నిబద్ధతో, అంకితభావంతో

## విధులు నిర్వహించాలి

- ఎక్సైజ్ శాఖను యువ రక్తం తో నింపాం
- ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం
- కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమే ఈ నియామకాలు
- రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



2

## క్యాబినెట్ మీటింగ్ మినిట్స్ ఇవే

మంత్రి పార్థసారధి

2

## హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్



**అమరావతి, మార్చి 13 (మనం ప్రత్యేక ప్రతినిధి):** ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ చేత హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ, ఏపీ హై కోర్టుకు బదిలీపై వచ్చారు. ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్లో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో అనంతరం ఏపీ హై కోర్టుకు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ వ్యవహరించనున్నారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం ...మిగతా 2లో

## నేపాల్లో న్యూ జెన్ పాలిటిక్స్‌కు బంపర్ మెజారిటీ


### ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నవతరం రాజకీయ పార్టీ ఆర్ఎస్‌పీ



**కాఠ్మండు, మార్చి 13:** నేపాల్ పార్లమెంటు ఎన్నికల్లో నవతరం రాజకీయ పక్షమైన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ) మొత్తం 182 స్థానాలు దక్కించుకొని ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన దాని కన్నా ఎక్కువ మెజారిటీ సాధించింది. దీంతో ఆ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తయారీ జరుగుతోంది. ఆర్ఎస్పీ ప్రత్యక్ష ఎన్నిక ప్రాతిపదికన 125 స్థానాలు, దామాషా ఓటింగు ఆధారంగా 57 స్థానాలు గెలుచుకుంది. నేపాల్ పార్లమెంటులోని ప్రతినిధుల సభలో మొత్తం 275 సీట్లుండగా మెజారిటీ సాధించేందుకు 138 సీట్లు కావాలి. ఆర్ఎస్పీ ఇప్పటికే ర్యాప్ కళాకారుడు 'బాలేంద్ర షా'ను తన ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. దామాషా ఓట్ల ప్రాతిపదికన నేపాలీ కాంగ్రెస్ కు 20 స్థానాలు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు లెనినిస్టు)కి 16, నేపాలీ కమ్యూనిస్టు పార్టీకి ఎనిమిది సీట్లు వచ్చాయని నేపాల్ ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

## భారత్-అమెరికా మధ్య క్రిటికల్ మినరల్ ఒప్పందం

### త్వరలోనే కుదరనున్నట్లు వెల్లడించిన యూఎస్ రాయబారి గోర్



**ఢిల్లీ, మార్చి 13:** భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం బలోపేతం దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్ వర్క్ పై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదరగా.. తాజాగా మరో ప్రకటన వెలువడింది. ఇరుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ ఒప్పందం కుదరనున్నట్లు భారత్లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. ఇండియాటుడే కాంక్లేవ్ 2026లో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. 'భారత్-అమెరికా దైపాక్షిక సహకారానికి ముఖ్యమైన రంగాల్లో ...మిగతా 2లో

# అన్నదాత సుఖీభవ!

## 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

గుడ్లు లాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బంది ఏర్పడుతోందని.. ప్రత్యామ్నాయ మార్కెట్లలను పరిశీలిస్తున్నామని అని ముఖ్యమంత్రి అన్నారు.

**అగ్రిటెక్ - భవిష్యత్ వ్యవసాయం**

'నేను రైతు బిడ్డను, వ్యవసాయంపై నాకు పూర్తి అవగాహన ఉంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సుస్థిరం చేశాం. ఇప్పుడు రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి కంకణం కట్టుకున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేశారు. ఇప్పుడు మళ్ళీ రూ.1000 కోట్లతో దానిని నిర్మిస్తున్నాం. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. వ్యవసాయంలో ఆధునీకరణ తీసుకురావడమే మా లక్ష్యం. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి సాంకేతికతను ప్రోత్సహిస్తున్నాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇది రైతులకు ఆధునిక సాగు పద్ధతుల్లో మెరుగైన సలహాలిస్తుంది. అలాగే ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తాం. మేము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ను తిరిగి తెచ్చాం. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ. 1.50 కే ఇస్తున్నాం.

సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లను తప్పకుండా అమలు చేస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**దార్మిక సంస్థల పవిత్రతపై రాజీ లేదు**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి గత పాలకులు ఘోర తప్పిదం చేశారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తప్పులు చేసి, పాపాలు చేసి, వాటి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టులకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్లు తేవడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. వివేకా హత్య విషయంలోనూ ఇలాగే చేశారని .. తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బాలశౌరి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

**రైతులతో సరదగా...**

అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల్ని రాష్ట్రంలోని రైతులకు సూరంపల్లి నుంచి విడుదల చేశారు. అంతకు ముందు స్థానిక రైతులు సాగు చేస్తోన్న పంటలను పరిశీలించారు. టమోటా, వంకాయ పంటలను సాగు చేస్తోన్న తోట వడ్డీకాసులు కుటుంబంతో మాటామంతీ సాగించారు. వారితో పాటు టమోటా పంట వద్దకు వెళ్లి పంటను పరిశీలించారు.

డ్రిప్పుతో సాగు చేస్తూ మొక్క దశలో ఉన్న వంగ తోటను పరిశీలించారు. రెండెకరాల్లో తాను వంగ పంట సాగు చేపట్టినట్టు రైతు వడ్డీకాసులు సీఎంకు తెలిపారు. పంటకు అయ్యే పెట్టుబడి, వచ్చే దిగుబడి గురించి రైతు దంపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుళిమిల్లి లక్ష్మణరావు అనే యువ రైతు వద్దకు వెళ్లారు. పంటల్లో డ్రోన్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. సాంప్రదాయ పిచికారీకి, డ్రోన్తో స్ప్రే చేసే దానికి మధ్య సమయం, శ్రమలో ఉన్న వ్యత్యాసాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు.

# క్యాబినెట్ మీటింగ్ మినిట్స్ ఇవే

- మంత్రి పార్థసారధి



**అమరావతి, మార్చి 13 (మనం ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 45వ క్యాబినెట్ సమావేశం జరిగింది. పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. హోం శాఖలో ఆ్మఖ్మ లోని 2, 3, 5, 6, 9, 11, 14, 16వ బెటాలియన్లలో పనిచేస్తున్న ప్రస్తుతం 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా స్థాయిని పెంచడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ (ఆ్మఐఐఇ) కేటాయించిన దాదాపు 75,000 ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-అ కింద తక్షణమే తొలగించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (ఆ్మ-ఇఉఉఆ్మ)' పేరిట ప్రతిపాదిత పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దాదాపు 3,500 మంది మైక్రో ఎంటర్ప్రెన్యూర్లకు వారి తయారీ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందించనున్నారు. దీనికి రూ.300 కోట్ల నిధులు కేటాయించారు.ఈ పథకం ద్వారా దాదాపు 17,000 మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. పురపాలక పట్టణాభివృద్ధిలో 2019లో ఆగిపోయిన ఈ సచివాలయ నిర్మాణ పనులు జూన్ 2024లో ఐఐటీ మద్రాస్ మరియు ఇతర నిపుణుల కమిటీ ఇచ్చిన సేఫ్టీ రిపోర్ట్ తో మళ్లీ మొదలయ్యాయి. ఇప్పుడు టవర్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండటంతో, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫైర్ సేఫ్టీ, ఏసీ లాంటి పనులన్నీ (ఉ్మ పనులు) త్వరగా పూర్తి చేయాల్సి ఉంది. వీటిని 2025-26 మార్కెట్ రేట్లకు అనుగుణంగా డిజైన్ చేసి డిజైన్ అండ్ బిల్ పద్ధతిలో కాంట్రాక్టు ఇచ్చేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలోని నీరుకొండ (గ)లో ఉ్మఇ కాంట్రాక్ట్ పద్ధతిలో 'తెలుగు కల్చరల్ సెంటర్' నిర్మాణ పనులకు ఎఖఆ మరియు ఇతర నిబంధనలతో కలిపి రూ.119.27 కోట్ల మొత్తానికి రాష్ట్ర మంత్రి మండలి పరిపాలన ఆమోదం తెలిపింది. సీఆర్డీయే ప్రాంతంలో తాజాగా ఆమోదించిన భూకేటాయింపుల్లో సీబీఎస్ఈ (ఇఆఖఉ) రీజనల్ ఆఫీస్ కు 0.8 ఎకరాలు, ఏపీఎస్ఐఆర్డీ అండ్ పీఆర్ ఎడ్యుకేషనల్ క్యాంపస్ కు సుమారు 5 ఎకరాలు ఇచ్చారు. అంతేకాకుండా గతంలో నిడమర్రులో కిమ్స్ (ఓఐఖ), ఆదిత్య విద్యాసంస్థలకు కార్పొరేట్ హాస్పిటల్స్ కోసం ఇచ్చిన భూముల కేటాయింపుల్లో కొన్ని మార్పులు చేస్తూనే, తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి రోడ్డు నిర్మాణంలో కోల్పోయిన స్థలానికి పరిహారంగా మరో 3 ఎకరాలు కేటాయించారు. ధాత్రి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలు నిమిత్తం గుర్తించిన ఎనిమిది జిల్లాల్లో ఊఖఆ పట్టా హోల్డర్లకు పథకం కింద సేద్యపు నీటి సౌకర్యం కోసం డ్రిప్ ఇరిగేష్ప 100% సబ్సిడీ, స్ప్రింక్లర్ ఇరిగేష్ప 90% సబ్సిడీ సాచురేషన్ మోడ్లో విస్తరించడానికి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్లో మిషన్ శక్తి కింద 'సఖి నివాస్ పథకం' (క్రెష్ సదుపాయంతో కూడిన వర్కింగ్ విమెన్ హాస్టళ్ళు) అమలు చేయడానికి ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీగా వ్యవహరించేందుకు అడిషనల్ కమిషనర్ పోస్ట్ ఒకటి మంజూరు చేయడానికి, (జీజీ) తిరుపతి, విజయవాడ విశాఖపట్నంలోని మూడు అప్పిలేట్ కార్యాలయాల పరిధిని నోటిఫై చేయడానికి ఆమోదం తెలిపింది. సురక్షితమైన తాగునీరు సకాలంలో అందించే లక్ష్యంతో రెండు నిర్ణయాలు తీసుకున్నారు తీవ్రంగా నీటి కష్టాలు ఎదుర్కొంటున్న 112 గ్రామీణ నియోజకవర్గాల్లోని 3000 ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి సింగిల్ విలేజ్ స్కీమ్ ద్వారా నాబార్డ్, జల్ జీవన్ మిషన్ సాయంతో వెంటనే ఆ సమస్యలు తీర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్టీయార్ జిల్లా నందిగామ మండలం రాఘవపురం గ్రామంలోని ఖఖ్రీా.1/2లో 5.00 ఎకరాల ప్రభుత్వ భూమిని సివిల్ సెక్టార్ కింద కేంద్రీయ విద్యాలయ పాఠశాల స్థాపన కోసం కేంద్రీయ విద్యాలయ సంఘటన్, న్యూ ఢిల్లీకి ఉచితంగా కేటాయించే జి.ఓ.ఎంఎస్.నం.145, రెవెన్యూ (భూముల-ఐగ) శాఖ, తేదీ:27.02.2026 ఉత్తర్వులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ హెడ్ వరక్స్ ప్యాకేజ్ నం.63లో రూ.23.47 కోట్ల అదనపు ఆర్థిక భారానికి ఆమోదం తెలిపింది.

## నిబద్ధతో, అంకితభావంతో విధులు నిర్వహించాలి

**విజయవాడ,మార్చి13 (మనం న్యూస్):** కొత్తగా విధుల్లో చేరుతున్న అధికారులు అంకిత భావంతో తమ బాధ్యతలు నిర్వర్తించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లకు నియామక పత్రాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు.

స్థానిక ఎన్ఎసి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 150 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..... ఎక్సైజ్ శాఖలో సబ్-ఇన్స్పెక్టర్లుగా ఎంపికైన 150 మంది అభ్యర్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 550 మంది సబ్-ఇన్స్పెక్టర్ల కేడర్ స్ట్రెంత్లో ఒకేసారి 150 మంది (వీరిలో 38 మంది మహిళలు) చేరడం విశేషమని పేర్కొన్నారు.

## రైతన్నల ఖాతాల్లోకి ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి)

టీవీ ద్వారా రైతాంగానికి చూపిస్తూ సంబంధిత చెక్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మండలంలో 7748 రైతులకు రూ.4.38 కోట్లు, పెరవలి మండలంలో 7039 రైతులకు రూ.3.75 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 4581 మంది రైతుల ఖాతాల్లో రూ.2.62 కోట్లు నేడు జమ చేస్తున్నామన్నారు.

ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.14,000, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.6000 కలిపి మొత్తం మూడు విడతల్లో ప్రతి రైతుకు రూ.20,000 సాయం అందించామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 19368 మంది రైతులకు రూ.37.83 కోట్ల సాయం అందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ అధికారిక గణాంకాలను వివరించారు.

మొత్తంగా 40149 ఎకరాల వ్యవసాయ భూమి, 16874 ఉద్యాన పంటలకు కలిపి మొత్తంగా 57,023 ఎకరాలకు లబ్ధి చేకూర్చామన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్లాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చి చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అన్ని బీసీ కులాలకు అసెంబ్లీలో ప్రాతినిథ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు,మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ... తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆమె తెలుగు కవయిత్రి కావడం తెలుగు జాతి అదృష్టమన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ రచయిత్రి మొల్లమాంబ అని అన్నారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి తొలిసారి రచించిన ఘనత కవయిత్రి మొల్లమాంబదేనన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయమన్నారు. మొల్ల రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందన్నారు.

బీసీలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం: బీసీలకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను అమలు చేసి, కుమ్మరులకు పనిముట్లను సీఎం చంద్రబాబు అందజేశారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో అమలు చేయనున్న ఆదరణ 3.0 లో విద్యుత్ తో నడిచే ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. బీసీల్లో ఉన్న కులాలన్నింటికీ అసెంబ్లీలో ప్రాతినిథ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతోందని, బీసీ అభ్యర్థులకు మరోసారి ఉచితంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీకి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ తెలిపిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**మొల్ల స్ఫూర్తి ప్రధాత:**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి రచించిన మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి అని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. ఆయా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆలోచన అని అన్నారు. కేవలం కార్పొరేషన్లకు పాలక మండళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి నిధులు సైతం కేటాయిస్తున్నారన్నారు.

## సీఈసీ అభిశంసనకు విపక్షాల నోటీసులు

**ఢిల్లీ, మార్చి 13:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తులో అధికార భాజపాకు అనుకూలంగా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు లోక్ సభ, రాజ్యసభల్లో అభిశంసన తీర్మానం నోటీసులు అందజేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

(మొదటి పేజీ తరువాయి)

చండిగఢ్ కాగా పంజాబ్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బీ, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు.1990లో న్యాయవాదిగా పంజాబ్ హర్యానా హై కోర్టు లో ప్రాక్టీస్ ప్రారంభించారు.2014 మార్చి 31న పంజాబ్ హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు,అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-అమెరికా మధ్య క్రిటికల్ మినరల్ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

క్రిటికల్ మినరల్స్ కీలకమైనది. ఈ ఖనిజాల విశ్వసనీయ సరఫరా గొలుసులు ఆర్థిక వృద్ధికి, జాతీయభద్రతకు ఎంతో అవసరం. అధునాతన తయారీ, ఇంధన వ్యవస్థలు, సాంకేతికత అభివృద్ధి తదితర రంగాల్లో ఈ ఖనిజాల వినియోగం కోసం ఇరుదేశాల మధ్య అతిత్వరలోనే ఒప్పందం కుదరనుంది' అని సెర్గియో గోర్ వెల్లడించారు. ఈసందర్భంగా భారత్, అమెరికాల మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఏప్రిల్లో ఎంతకాలు జరగొచ్చని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో భారత తయారీ రంగాలకు 30 ట్రిలియన్ డాలర్ల మేర మార్కెట్ అవకాశాలు లభించనున్నట్లు తెలుస్తోంది.

## అవసరం లేకపోతే గ్యాస్ బుక్ చేయొద్దు

### కొరత లేదే లేదని పునరుద్ఘాటించిన కేంద్రం

**ఢిల్లీ, మార్చి 13:** పశ్చిమాసియా ఘర్షణలతో ఇంధన భయాలు నెలకొన్న నేపథ్యంలో ఎల్పీజీ కొరత లేదని కేంద్రప్రభుత్వం పునరుద్ఘాటించింది. గ్యాస్ గురించి ఆందోళన చెందవద్దని, దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తి 30 శాతం పెరిగిందని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో గ్యాస్ డిమాండ్లో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని, అవసరం లేకపోయినా ఆందోళనతో బుకింగ్లు చేయొద్దని సూచించారు.

యుద్ధానికి ముందు రోజుకు 55.7 లక్షల సిలిండర్లు బుక్ అయ్యేవి. ఇప్పుడు ఆ సంఖ్య అమాంతం 75.7 లక్షలకు పెరిగింది. అంటే ఆందోళనతో బుకింగ్లు పెరుగుతున్నాయని తెలుస్తోంది. ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం'' అని ఆమె పేర్కొన్నారు. ''ముడిచమురు విషయానికొస్తే.. మనవద్ద 258 మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనింగ్ సామర్థ్యం ఉంది. పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాం. ప్రస్తుత పరిస్థితుల్లో కచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం లేదు. మన రిఫైనరీలు 100 శాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

ఇదిలా ఉంటే.. ప్రధాన నగరాల్లో పూర్తిగా ఎల్పీజీపై ఆధారపడిన వాణిజ్య వినియోగదారుల ఆందోళనలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. పీఎన్జీ సౌలభ్యమున్న ప్రాంతాల్లో కనెక్షన్ కోసం స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్)ను సంప్రదించాలని కోరుతున్నాం. అన్ని బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది. ఎల్పీజీనే ఆందోళన కలిగించే విషయంగా మారిపోయింది. 25వేల మంది డిస్ట్రిబ్యూటర్ల నుంచి కొరత అనే మాటమాత్రం వినిపించలేదు' అని వెల్లడించారు.

### ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు

# ఇరాన్‌తో భారత్ చర్చలు!

**ఢిల్లీ, మార్చి 13:** దేశంలో వంటగ్యాస్ కొరతపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. వంటగ్యాస్ లభ్యతను పెంచేందుకు భారత్కు రావాల్సిన ఎల్పీజీ ట్యాంకర్ల కోసం ఇరాన్ తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. భారత్కు వస్తున్న 8 ఎల్పీజీ ట్యాంకర్లు హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయాయి. వీటిని సురక్షితంగా దాటించేందుకు భారత ప్రభుత్వం ఇరాన్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మరోవైపు, ఇప్పటికే పశ్చిమాసియా యుద్ధ జ్వాలల నుంచి రెండు చమురు నౌకలు చాకచక్యంగా బయటపడ్డాయి. ఇందులో ఒకటి బుధవారం భారత్కు చేరుకోగా.. మరొకటి రెండ్రోజుల్లో రానుంది. ఈ రెండింటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

# యూఎస్ఎస్ 'అబ్రహం లింకన్'పై దాడి

**అమెరికా విమాన వాహకనౌకపైకి**

**ఇరాన్ క్షిపణుల దండు**

**టెహ్రాన్, మార్చి 13:** అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్ పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు ఈ యుద్ధ విమానాన్ని ఢీకొట్టాయని వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాల నుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్ పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతు ఇస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది. ఈమేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది.

అమెరికా మీడియా కథనాల ప్రకారం.. అబ్రహం లింకన్కు అతిదగ్గరగా ఓ ఇరాన్ పడవ వచ్చింది. దానిని గుర్తించిన అమెరికా దళాలు కాల్పులు జరిపాయి. అయితే ఈ ఘటనలో యూఎస్ నౌక దెబ్బతిన్నదా, లేదా అని మాత్రం పేర్కొనలేదు. ఇక, ఇరాన్తో యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ట్రంప్ సేనలు దీనిని దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియాకు తరలించాయి. ఇందులో ఎనిమిది స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలుంటాయి.

అబ్రహం లింకన్ పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. యుద్ధం ప్రారంభమైన మూడు రోజుల తర్వాత నాలుగు క్షిపణులతో దాడి చేశామని చేసిన ప్రకటన కలకలం సృష్టించింది. అయితే, ఆ ప్రకటనలో నిజం లేదని అప్పుడు కూడా అమెరికా తోసిపుచ్చింది.

విమాన వాహక నౌక ప్రధాన బలం దాని మీద ఉండే యుద్ధ విమానాలే. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ పై ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్, ఎఫ్-35సి స్టెల్త్ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు సహా అనేక విమానాలు ఉన్నాయి. ఇవి శత్రువుపై దాడి చేయడంతోపాటు విమాన వాహకనౌకను రక్షించే సామర్థ్యాన్ని కలిగిఉన్నాయి. పోరు సమయంలో విమాన వాహక నౌక సాగరంలో స్థిరంగా ఉండదు. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో కదులుతుంటుంది. రియల్టైమ్ ఉపగ్రహ నెట్వర్క్ లేకుండా దీని జాడను ఎప్పటికప్పుడు పసిగట్టడం కష్టం. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ ప్రస్తుతం అరేబియా సముద్రంలో.. ఇరాన్ తీరానికి దూరంలో వ్యూహాత్మక ప్రదేశంలో సంచరిస్తున్నట్లు సమాచారం.

**జెరాల్డ్లో మంటలు..**

ఇరాన్ సమీపంలో మోహరించిన అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్ ఆర్ ఫోర్డ్లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది.

''జెరాల్ లోని లాండ్రీ ప్రదేశాల్లో ఈ మంటలు చెలరేగాయి. అయితే అందుకు యుద్ధం కారణం కాదు.

ఆ మంటలను ఆర్పేశాం. నౌకలోని ప్రొపల్షన్ ప్లాంటుకు ఎలాంటి డ్యామేజ్ జరగలేదు. గాయపడిన ఇద్దరు నావికులకు చికిత్స అందుతోంది. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది.

ఈ నౌక ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా ఎర్రసముద్రంలో తన సహకారాన్ని కొనసాగిస్తోంది' అని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.





## టెహ్రాన్, ఖజ్విన్ నగరాల్లో భారీ పేలుళ్లు

### నిరసన ప్రదర్శనలపై బాంబు దాడులకు పాల్పడ్డ ఇజ్రాయెల్

### అయినా.. వెనక్కి తగ్గకుండా ఆందోళనలు కొనసాగించిన ఇరానీయులు

**టెహ్రాన్, మార్చి 13:** ఇరాన్ రాజధాని టెహ్రాన్లో భారీ పేలుడు సంభవించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా టెహ్రాన్ స్క్వేర్లో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. అక్కడి మరో నగరం ఖజ్విన్లోనూ భారీ పేలుడు సంభవించింది. ఈ నగరాల్లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు.. దాడులు జరుగుతున్నప్పటికీ వేలాది మంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటం గమనార్హం.

ఇరాన్కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. మతి చెడిన నేతలకు ఇవాళ ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. ''ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యింది. వైమానిక దళం కూడా ఇక ఉండదు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. వారి నాయకులు తుడిచిపెట్టుకు పోయారు. 47 ఏండ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నా'' అని సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ త్వరలో లొంగిపోనుందని ఇటీవల జరిగిన జీ7 నేతల వర్చువల్ సమావేశంలో ట్రంప్ పేర్కొన్నట్లు యాక్సియోస్ వార్తా సంస్థ కథనం వెల్లడించింది.

## కుప్పకూలిన అమెరికా రీఫ్యూయలింగ్ ఫ్లైట్

- **ఆరుగురు అగ్రరాజ్య సైనికుల మృతి!**
- **కూల్చేసినట్టు ప్రకటించిన ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల సంస్థ**

**బాగ్దాద్, మార్చి 13:**అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్ లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్ కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్ కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పని ఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకుల సాధనకు 54 మంది నిపుణుల నియామకం

- స్వచ్ఛ సర్వేక్షణ్ వర్క్ షాప్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



**అమరావతి/తిరుపతి, మార్చి 13 మనం న్యూస్ :** రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఇంకా మెరుగైన రీతిలో సమర్థవంతంగా నిర్వహించడానికి, జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించడానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ నడుంబిగించారు. ఇందు కోసం రాష్ట్రంలోని 123 యూఎల్బీ(అర్బన్ లోకల్ బాడీ)లలో 54 యూఎల్బీలను ఎంపిక చేసి, 54 మంది నిపుణులను ప్రత్యేకంగా నియమించారు. నగరాలు, పట్టణాలలో పారిశుద్ధ్యం, పచ్చదనం మెరుగుపడేందుకు పారిశుద్ధ్య సిబ్బందికి, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతలను ఏఐఐఎల్ఎస్జీ(ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్), వాష్-సాహస్ అనే సంస్థలకు అప్పగించారు. ఈ సంస్థలు అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో సీబీ (కెపాసిటీ బిల్డింగ్), ఐఈసీ(ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) కార్యక్రమాల నిర్వహిస్తాయి. మున్సిపల్ కమిషనర్లకు, 54 మంది నిపుణులైన ప్రత్యేక అధికారులకు, శిక్షణ ఇచ్చే ఏజెన్సీల వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి కేపీఎంజీ, జియోస్పాట్ ఏజెన్సీలను నియమించారు. ఈ సంస్థలకు చెందిన నిష్ణాతులైన నిపుణులు అన్ని జిల్లాల, నగరాల, పట్టణాల అధికారులను సమన్వయపరుస్తూ, సూచనలు, సలహాలు ఇస్తారు. వీరు కార్పోరేషన్ కార్యాలయంలోనే ఉండి, స్వచ్ఛ సర్వేక్షణ్లో జాతీయ ర్యాంకులు సాధించేందుకు కావలసిన డేటా రూపొందించడంలో యూఎల్బీల సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, పారిశుద్ధ్య కార్యక్రమాలకు పట్టం కట్టి ఈ విధంగా ప్రత్యేక నిపుణులను నియమించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

### టాప్ ర్యాంక్ సాధించిన యూఎల్బీల వివరాలు సేకరించండి

గత ఏడాది జాతీయ స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించిన యూఎల్బీల వివరాలు సేకరించి, వారు అనుసరించిన విధానాలను ఇక్కడ అమలు చేయాలని పట్టాభిరామ్ సలహా ఇచ్చారు. పబ్లిక్ టాయిలెట్స్, పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ... వంటి అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించి, పబ్లిక్ ఫీడ్ బ్యాక్ తెలుసుకోవాలని చెప్పారు. ఫీల్డ్కు వెళ్లినప్పుడే వాస్తవాలు తెలుస్తాయని, అందువల్ల మీరు బృందాలుగా వెళ్లి, ఆయా ప్రాంతాలలో పరిస్థితులను పరిశీలించాలన్నారు. రోజువారీ పనితీరుని వారానికి ఒకసారి స్వయం సమీక్ష చేసుకోవాలని చెప్పారు. సెల్ఫ్ అసెస్మెంట్ టెస్ట్ కూడా నిర్వహించి, స్కోర్ ఎంత వచ్చిందో కార్పోరేషన్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. మన పనితీరు మెరుగుపడినప్పుడే మంచి ర్యాంకులు సాధించగలమన్నారు. ఈ రకమైన పనితీరు మీ కెరీర్ కు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. రెండు మూడు రోజుల్లో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేయమన్నారు. ఏ రోజు ఎంత వేస్ట్ వచ్చింది, దానిని ఏమేమి చేసింది తెలిపే రికార్డులు కూడా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. ఆ నివేదికలను ఎప్పటికప్పుడు కార్పోరేషన్ కార్యాలయానికి పంపించాలని చెప్పారు. మడకశిర, నందికొట్టూరు, ఏలేశ్వరం, నెల్లూరు, పాలకొండ, కనిగిరి... వంటి వాటికి వచ్చిన ర్యాంకింగ్స్, ఏ మేరకు పరిస్థితులు మెరుగుపడ్డాయో వారిని ప్రశ్నించి తెలుసుకున్నారు. వారిలోని అవగాహనా సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు చైర్మన్ కొన్ని ప్రశ్నలు అడిగారు. ముందుగా కేపీఎంజీ, జియోస్పాట్ సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా యూఎల్బీలలో చేయవలసిన పనులు, డేటాకు సంబంధించి ఫొటోలతో సహా వివరించారు. ఈ వర్క్ షాప్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ జాయింట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ రవీంద్ర బాబు తదితరులు మాట్లాడారు.



# ఎన్నో జన్మల పుణ్యఫలంతోనే వైదిక విద్యను అభ్యసించే అవకాశం

## శ్రీ శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ

**తిరుపతి, మార్చి 13 మనం న్యూస్ :** ఎన్నో జన్మల్లో పుణ్యం చేసుకుంటేగానీ వైదిక విద్యను అభ్యసించే అవకాశం కలగదని శ్రీ శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ తెలియజేశారు. తిరుమలలోని ధర్మగిరి వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సులో చివరిరోజైన శుక్రవారం సమాపనోత్సవానికి (విజయోత్సవానికి) విశిష్ట అతిథిగా ఆయన విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన వేద విద్యార్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ధర్మమే సమస్త ప్రపంచానికి ఆధారమని, వైదికమార్గం ద్వారానే ప్రపంచ శ్రేయస్సు లభిస్తుందని చెప్పారు. పరమ పవిత్రమైన తిరుమలక్షేత్రంలో ఉన్న వేద విజ్ఞాన పీఠం ప్రాచీన కాలం నుండి వేద, శాస్త్ర, ఆగమ విద్యలకు సంజీవనిగా నిలుస్తోందన్నారు.

వైదిక విద్య చాలా ఉత్కృష్టమైన విద్య అని, అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్ఠమైనవి అని తెలిపారు. వైదిక విద్యకు ఆచారం, సాంప్రదాయమే ముఖ్యమని చెప్పారు. వైదిక విద్యను అభ్యసించిన వారిని సమాజం మొత్తం గౌరవించాలని తెలియజేశారు.

అనంతరం ఆయన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 313 మంది విద్యార్థులను సన్మానించి విజయ పత్రికలను ప్రదానం చేశారు.

కాగా వేద, శాస్త్ర, ఆగమాల్లోని 37 విభాగాల్లో దేశవ్యాప్తంగా 412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 313 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 202 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వగా, 111 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, ఇతర పండితులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందుల సరఫరా

## లోక్సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, మార్చి 13,మనం న్యూస్ :** రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగుమందుల నాణ్యత, కల్తీ, ఒకే రసాయన కూర్పుతో ఉన్న ఎరువులను భిన్న బ్రాండ్ పేర్లతో వివిధ ధరలకు విక్రయించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్సభలో ప్రశ్నించారు. రైతులు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఒకే రకమైన ఎరువులను వివిధ పేర్లతో అమ్ముతూ రైతులను గందరగోళానికి గురిచేసే వ్యాపార విధానాలను నియంత్రించే ప్రణాళికలు, అలాగే ఎరువుల నాణ్యతను పరీక్షించే ప్రయోగశాలలను రాష్ట్రాల వారీగా ఏర్పాటు, ఇందులో బాగంగా తిరుపతి జిల్లాలో ప్రత్యేకంగా ఒక ప్రయోగశాల ఏర్పాటు చేసే అవకాశముందా అని ఆయన ప్రశ్నించారు. ఎంపీ గురుమూర్తి వేసిన అన్ స్టార్ ప్రశ్నకి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో పురుగుమందుల తయారీ, దిగుమతి, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని 1968 పురుగుమందుల చట్టం, 1971 నిబంధనల ప్రకారం నియంత్రిస్తున్నామని తెలిపారు. రైతులకు భద్రతతో పాటు ప్రభావవంతమైన పురుగుమందులు అందుబాటులో ఉండేలా కేంద్ర పురుగుమందుల మండలి మరియు నమోదు కమిటీ పర్యవేక్షణలో అనుమతులు ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే ఎరువుల నాణ్యతను నిర్ధారించేందుకు అవసరమైన ప్రమాణాలను పాటించకుండా ఎరువుల తయారీ లేదా విక్రయం చేయడం నిషేధమని, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు 1985 ప్రకారం కఠిన నియంత్రణలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల్లో గందరగోళం లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక దేశం ఒక ఎరువు విధానాన్ని అమలు చేస్తూ భారత్ అనే ఒకే బ్రాండ్ పేరుతో యూరియా, డీఏపీ, పొటాష్, ఎన్పీకే వంటి ఎరువులను సరఫరా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎరువుల నాణ్యతను పరీక్షించేందుకు మొత్తం 84 ప్రయోగశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. అందులో నాలుగు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఫరీదాబాద్, నవి ముంబై, చెన్నై, కల్యాణి నగరాల్లో ఉండగా, మిగతా 80 ప్రయోగశాలలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లో అనంతపురం, బాపట్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో ఎరువుల నాణ్యత పరీక్ష కేంద్రాలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

# అన్నదాత గుండెల్లో ఆనందం నింపిన సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ

- ఎమ్మెల్యే మురళీమోహన్




**పూతలపట్టు మార్చి 13 మనం న్యూస్ :** సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం అన్నదాత గుండెల్లో ఆనందం నింపిందని ఆనందం రైతుల ముఖంలో చిరునవ్వుగా క నిపిస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆనందం వ్యక్తపరిచారు శుక్రవారం పూతలపట్టు నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గానికి 5 మండలాలకు సంబంధించి రైతు ఖాతాల్లో టీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 19.27 కోట్లు రూపాయలు మొత్తం 33,881 మంది రైతులు లబ్ధిపొందారని తెలియజేశారు పీఎం కిసాన్ పథకాన్ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం ప్రారంభించడం జరిగిందన్నారు అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించినట్లు తెలియజేశారు ఇందులో భాగంగానే పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పూతలపట్టుమండల అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు ఐరాలమండలానికి సంబంధించి 3.62కోట్లు యాదమరి మండలానికి 3.37 కోట్లు బంగారుపాళ్యం మండలానికి 5.14 కోట్లు పూతలపట్టు మండలానికి 3.46 కోట్లు తవణంపల్లి మండలానికి 3.67 కోట్లు రూపాయలు రైతులకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు ఈ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొరబాబు చౌదరి వ్యవసాయ అధికారిని మధురవాణి ఏపీఎం సంధ్యారాణి తాసిల్దార్ రమేష్ బాబు జడ్పిటిసి సభ్యురాలు దేవిక సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం తెలుగుదేశం నాయకులు గుంటూరు మురళి మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ఏకాంబరం కార్తికేయ చౌదరి గణపతి చిరంజీవి నాయుడు

ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ఏవో సుధాకర్ నాయకులు గుంటూరు మురళి, మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ఐదు మండలాలకు సంబంధించిన కన్వీనర్లు పాల్గొన్నారు.



# శ్రీ తిరుమలనాథ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి ఛైర్మెన్

**తిరుపతి, మార్చి 13 మనం న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా టిటిడి ఛైర్మెన్ బీ ఆర్ నాయుడు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి టిటిడి ఛైర్మెన్ చేరుకోగానే ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనాంతరం ఆలయ అధికారులు, అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం తిరు కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ, తిరుమల పేరుతో తిరుమలనాథ స్వామి ఆలయం ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో వందల ఏళ్ళ చరిత్ర ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి టిటిడి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీర్ మార్ మల్లన్న, ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



**జగ్గంపేట మార్చి 13 (మనం న్యూస్) :** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం కు ఆహ్వానం పలికిన శ్రీ వైభోగుల, పెద్ద గొల్ల అప్పారావు, వైబోగుల నారాయణమూర్తి, వైభోగుల వీరపండు, వైభోగుల సత్తిబాబు, వైబోగుల గంగరాజు ఈ సందర్భంగా శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జగ్గంపేట కాకినాడ రోడ్ లో గల కో-ఆపరేటివ్ బ్యాంక్ పక్కన పెద్ద గొల్ల గారి వీధి లో వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం మార్చి 15వ తేదీ ఆదివారం నుండి మార్చి 16వ తేదీ సోమవారం వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని మా సాంప్రదాయ ఆట తప్పిడి గుళ్ళు తో గంగమ్మ తల్లికి నీరాజనం పలుకుతామని 16వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూని ఆహ్వానం పలికేందుకు వచ్చామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు కూడా విచ్చేసి ఆ గంగమ్మ అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించి ధరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైభోగుల శ్రీనివాస యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు యాదవ్, వైభోగుల వీరపండు, వైభోగుల సతీష్, వైభోగుల వీరబాబు అధిక సంఖ్యలో యాదవ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# పెషావర్ కాన్సులేట్‌ను శాశ్వతంగా మూసివేస్తున్న అమెరికా

## అమెరికా విదేశాంగశాఖ నిర్ణయం




**వాషింగ్టన్, మార్చి 13:** పాకిస్తాన్‌లోని పెషావర్‌లో ఉన్న కాన్సులేట్‌ను శాశ్వతంగా మూసివేయాలని అమెరికా విదేశాంగశాఖ నిర్ణయించింది. అఫ్ఘానిస్థాన్‌కు అత్యంత సమీపంలో ఉన్న అమెరికా దౌత్య కార్యాలయం ఇదే. 2001లో అఫ్ఘానిస్థాన్‌పై అమెరికా దాడి ప్రారంభానికి ముందు, తరువాత ఈ కాన్సులేట్ కీలక ఆపరేషన్లు, లాజిస్టిక్స్‌కు కేంద్రంగా పని చేసింది. ఈ వారంలో కాంగ్రెస్‌కు పంపిన నోటిఫికేషన్‌లో కాన్సులేట్‌ను మూసివేయాలనే ఉద్దేశాన్ని అమెరికా విదేశాంగశాఖ తెలియజేసింది. దీనివల్ల ఏటా సుమారు 7.5 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని, పాకిస్తాన్‌లో అమెరికా జాతీయ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని పేర్కొంది. ఇది ఇరాన్ యుద్ధం నేపథ్యంలో తీసుకున్న నిర్ణయం కాదని, దాదాపు ఏడాదికిపైగా పరిశీలనలో ఉందని అధికారులు తెలిపారు. ఇర్రా యుద్ధానికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌లోని కరాచీ, పెషావర్ నగరాల్లో నిరసనలు జరిగిన సమయంలో అమెరికా కాన్సులేట్‌లు తాత్కాలికంగా కార్యకలాపాలు నిలిపివేశాయి. ఇకపై అమెరికన్ పౌరులకు సంబంధించిన సేవలను ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయం నిర్వహించనుంది.

# కీసరగుట్టలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్నిసందర్శించిన టిటిడి ఛైర్మెన్



**తిరుపతి, మార్చి 13 మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సమీపంలోని కీసరగుట్టలో ఉన్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని టిటిడి ఛైర్మెన్ బి.ఆర్. నాయుడు శుక్రవారం సందర్శించారు. శ్రీ ఎస్వీ వేద పాఠశాలకు చేరుకున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేదాశీర్వచనాల మధ్య ప్రార్థనా మందిరానికి చేరుకుని, వేద పండితులు మరియు విద్యార్థులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తరువాత వేద పండితులు ఆయనకు పుష్పమాల, ఫలాలు, శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల గురించి టిటిడి ఛైర్మెన్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఎప్పుడు స్థాపించబడింది, ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేద విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వేద పండితులు, విద్యార్థులు మరియు సిబ్బందికి సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు మరియు అధ్యాపకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ గూడ శ్రీనివాస శర్మ అవధాని మాట్లాడుతూ, ఈ పాఠశాల 1981 సంవత్సరంలో స్థాపించబడిందని, ప్రస్తుతం 132 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారని టిటిడి ఛైర్మెన్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇంజనీరింగ్ అధికారులు డీఈ రామకృష్ణ, జేఈ చలమా నాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాల చొక్కా

నే దాచుకున్న చినిగిన జ్ఞాపకాల చొక్కా
పట్నం బస్సు స్టాండ్లో తప్పిపోయింది
ఆ పాత అంగీలోనే
నా నవ్వుల రాసులు పోగు చేసుకున్నా
అమ్మ చెమట వాసన
నాన్న చేతి కష్టపు ముద్ర
బాల్యపు గాలివాన
తడిసిన మట్టివాసన అందులోనే ఉన్నాయి
బాల్య దశలో
పచ్చని పైరులిచ్చే పిల్లగాలి
ఛాతిలో ధైర్యం నింపేది
బాటోంటే పోతుంటే
గ్రామ సింహం,ఆ కుక్కే అయినా
చూస్తూనే తోక ఊపి పలకరించేది
నాటి పక్షుల రాగాలకు
రోగం కూడా భయపడి పారిపోయేది
కోయిల కూతలకు
మనసు మళ్లీ పుట్టినట్టుండేది
కానిఇప్పుడు
పట్నంలో అందరూ మౌన వ్రతం చేసే చుట్టాలే
పక్షులేమో పన్ను కట్టలేక రాలేకున్నాయేమో!
వీసా లేక నగరంలోకి అడుగు
పెట్టలేకపోతున్నాయేమో!
రంగులతో మెరిసే భవంతులత
పోటీ పడలేక పచ్చని చెట్లు
నగరం నుంచి వలసపోయాయి
ఒకప్పుడు మట్టివీధుల్లో నా అడుగులు పూలై
పూశాయి
ఇక్కడ కాంక్రీట్ వీధుల్లో
అడుగులు కూడా ప్రతిధ్వనించవు
అప్పుడు చెరువు నీరు
ఆకాశాన్ని ఒడిలో పెట్టుకునేది
ఇప్పుడు గాజు భవంతులు
ఆకాశాన్ని బంధించుకున్నాయి
అక్కడి పొలాల్లోగాలి స్వేచ్ఛగా పరిగెత్తేది
ఇక్కడ గాలి కూడా ఏసీ గదుల్లో బందీ అయింది
పొలం గట్లపై కూర్చొని తిన్న జొన్న రొటె
రాజభోజనం లా అనిపించింది రాజభవనంలో
వేల రూపాయల విందులో ఆ రుచి కనిపించలేదు
పట్నం నాకులైట్లు ఇచ్చింది
రోడ్లు ఇచ్చింది
గాజు భవంతులు ఇచ్చింది
సౌకర్యాల మాయలో నన్ను ముంచింది కాని
నానుండి తీసుకుపోయింది మాత్రం
ఒక చెట్టు నీడ
ఒక చెరువు అల
ఒక కోయిల గానం

ఒక బాల్యం జ్ఞాపకాలు
పక్షుల స్వరాలు
ఓ పల్లె బంధాలు
నా బాల్యపు వెలుగు జాడలు
ఇప్పుడు నేను వెతుకుతున్నది
మట్టివాసన దాగి ఉన్న
ఆ చినిగిన జ్ఞాపకాల చొక్కా
ఎందుకంటే
ఆ చొక్కా దొరికితే
బట్టను కాదు బాల్యాన్ని ధరిస్తాను
ఆ బాల్యాన్ని దరిస్తేనే
నాలో ఇంకా బతికున్న
ఆ చిన్న పిల్లాడు
మళ్లీ నవ్వుతాడు

**- దుప్పటి మొగిలి**
8466827118

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**ఈ పేపర్ కోసం**
**https://www.manamepaper.com/**
**వెబ్‌సైట్‌లో చూడండి**

**- ఎడిటర్**

# ప్రపంచీకరణతో మహిళలకు మేలు జరిగిందా?



గ్లోబలైజేషన్ అనే ఇంగ్లీషుమాటకు తెలుగులో ప్రపంచీకరణ అని చెప్పుకుంటున్నాం. 1991 లో సోవియట్ రష్యాలోని వామపక్ష ప్రభుత్వం పతనం కావడంతో అమెరికా అగ్రరాజ్యంగా నిలబడింది. ప్రపంచదేశాలు గాట్ ఒప్పందం మీద సంతకాలు చేశాయి. ఫలితంగా ఎల్‌పిజి వ్యవస్థ (లిబరలైజేషన్, ప్రైవటైజేషన్, గ్లోబలైజేషన్) అమలులోకి వచ్చింది. ఈ మార్పు సమాజంలో అనూహ్యమైన పరిణామాలను తీసుకొచ్చింది. సమాజంలో ఏ మార్పు వచ్చినా, దానికి చీకటి, వెలుగు కోణాలు రెండూ ఉంటాయి. ప్రపంచీకరణ పరిణామాలు కూడా అంతే. మహిళల దృష్టికోణం నుండి ప్రపంచీకరణను అర్థం చేసుకుందాం. ప్రపంచీకరణ భారతీయ మహిళలకు ఏమిచ్చింది? వెలుగునూ, చీకటినీ ఇచ్చింది.



ప్రపంచీకరణ ప్రవేశించి , భారతీయ మహిళల జీవితంలో పెనుమార్పులు తీసుకొచ్చింది. 1990ల నాటికి మహిళలు వంటిళ్ళను వదిలి అనేక సామాజిక రంగాలలోకి ప్రవేశిస్తూ ఉన్నారు. పురుషులతో నిండిన విద్యా, ఉద్యోగ, రాజకీయ, సేవా రంగాల్లోకి మహిళలు చొచ్చుకొని వస్తున్నారు. ప్రపంచీకరణ ప్రవేశించినాక మహిళలకు అంతకు ముందు లేని ఉపాధి రంగాలు అవతరించాయి. ఐటి , కార్పొరేట్ సెక్టార్ లు మహిళల కోసమే వచ్చాయన్నంతగా మేలు చేశాయి. భర్త ఆదాయం మీద ఆధారపడి బతికే మహిళల్ని, కుటుంబ ఆదాయం పెంచుకుని తమ పిల్లలకు మంచి చదువు చెప్పించాలనే తపన మహిళల్ని ఉద్యోగం రంగంలోకి తీసుకొని వచ్చింది. అయితే ప్రపంచీకరణ ప్రవేశించిన తర్వాత కేవలం కుటుంబ ఆదాయం పెంచుకోవడానికి మాత్రమే గాక, మహిళలకు తమదైన స్వయం సమృద్ధ జీవితం ఉండేట్లు ఆర్థిక స్థితిని సృష్టించుకోవలసిన అవసరం ఏర్పడింది. దానిని ప్రపంచీకరణ నెరవేర్చింది. పురుషులతో సమానంగా, కొన్ని సందర్భాలలో పురుషులకన్నా అధికంగా మహిళలు సంపాదించే దశ వచ్చింది. అయితే ఈ మార్పు మహిళలందరికీ వచ్చేసిందని చెప్పలేము. ప్రపంచీకరణ ఒక పోటీని సృష్టించి, వెయ్యి మందిని ఆకర్షించి, వందమందిని పైకి లాగి తొంభై మందిని కిందికి నెట్టేస్తుంది. ఆర్థికంగా ప్రపంచీకరణ ప్రయోజనాలు సాధించడంలో పదిమంది మహిళలు విజయం సాధిస్తే, తొంభై మంది వీధిలో పడుతున్నారు. ఆ రకంగా ప్రపంచీకరణ మహిళల్లో రెండు వర్గాలను ఉత్పత్తి చేస్తున్నది.

మహిళలు అనేక సామాజిక రంగాలలోకి పురుషులతో పోటీ పడి రావడంతో, మహిళలు ఆర్థికంగా కొంత అభివృద్ధి చెంది ఉండవచ్చు. కానీ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడం వలన తమ పిల్లల చదువు, ప్రవర్తనలమీద దృష్టి పెట్టలేక , వాళ్ళిద్దరి మధ్య సంఘర్షణలు ఉత్పన్నమవుతున్నాయి. అవి విడాకుల దాకా పోతున్నాయి. కుటుంబం దెబ్బ తింటున్నది. స్త్రీ ఉద్యోగపరంగా ఇతర పురుష ఉద్యోగులతో బయటికి వెళితే, ఇంటికి రావడం ఆలస్యం అయితే రకరకాల అనుమానాలు భరించాల్సి వస్తున్నది. నిందలు మోయాల్సి వస్తున్నది. మహిళల ఆశలను, అవసరాలను ఆసరా చేసుకుని వాళ్ళను లైంగికంగా ఉపయోగించుకునే దుష్పరిణామాలు వస్తున్నాయి. అంతేకాదు సరైన రక్షణ లేని పరిస్థితిలో రాత్రివేళల్లో పని ముగించుకుని ఇళ్ళకు,ఊళ్ళకు క్షేమంగా చేరుకోలేక, అత్యాచారాలకూ, హత్యాచారాలకూ గురయ్యే సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. స్త్రీని సాటిమనిషిగా గుర్తించలేని వెనుకబాటు తనంలోంచి భారతీయ పురుష ప్రపంచం ఇంకా బయట పడనందువలన జరిగే అనర్థాలకు మహిళలు బలికావలసి వస్తున్నది. ఆపోజిట్ సెక్సుగా మాత్రమే మొగాళ్ళు ఆడవాళ్ళను చూసినంత కాలం ప్రపంచీకరణ కూడా వాళ్ళను కాపాడదు.

ప్రపంచీకరణ మనకు అందించిన గొప్ప సౌకర్యం సామాజిక మాధ్యమం. ప్రతి వ్యక్తీ తన భావాలను అభివ్యక్తం చేసుకోవడానికి వచ్చిన గొప్ప అవకాశం సామాజిక మాధ్యమం. ఇది మహిళలకు కూడా వాళ్ళ అంతరంగాలను ఆవిష్కరించుకోవడానికి గొప్ప సదుపాయం. నష్టపోయిన వారు, కష్టపడ్డవారు అవకాశాలను కోల్పోయిన వారు, విజయం సాధించినవారు, అనుభూతులు పొందినవారు వాటిని ఇతరుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడకుండా సమాజం దృష్టికి, పాలకుల దృష్టికీ తీసుకుపోవడానికి ఈ మాధ్యమం వేదిక అయింది. ఆత్మహత్య చేసుకునే మహిళ తానెందుకు ఆత్మహత్య చేసుకుంటున్నదో చెప్పుకుంటున్నది ఈమాధ్యమం ద్వారా. అదే సమయంలో ఆ సామాజిక మాధ్యమమే మహిళను ఘోరంగా అవమానిస్తున్నది, హింస పెడుతున్నది. ఆమె ప్రైవసీని దెబ్బ తీస్తున్నది. ఒక మహిళ తనకు జరిగిన అన్యాయాన్నో, అవమానాన్నో యూట్యూబ్‌లోనో దాడి మొదలు. ఫేసుబుక్‌లో వచ్చే సెక్స్ కథనాలు మానవసంస్కారాన్ని, ఘోరంగా అవమానిస్తున్నాయి. మహిళల మీద మూడేళ్ళ వాళ్ళు నుండి ముసలివాళ్ళదాకా అఘాయిత్యాలు జరుగుతున్నాయంటే సామాజిక మాధ్యమం పాత్ర ఉంది. సినిమాలు మహిళల శరీరాన్ని ప్రదర్శించి సొమ్ము చేసుకుంటున్నాయి. ఇదంతా ప్రపంచీకరణ మాయాజాలమే. భూస్వామ్య వ్యవస్థ మహిళను పడకటింటి వస్తువుగా ప్రచారం చేసింది. పెట్టుబడిదారీ వ్యవస్థ మహిళను ఆటబొమ్మ గా మార్చింది. దాని పరిణిత రూపం ప్రపంచీకరణ మహిళను అంగడి సరుకుగా చేసింది. ప్రపంచీకరణ వలన మహిళ పొందిన ప్రయోజనం పిసరంత, పోగొట్టుకున్నది జీవితమంత.

**- డాక్టర్ నల్లాని రాజేశ్వరి**

# వంటగదిలో యుద్ధ మేఘాలు



దేశంలో సామాన్యుడి పరిస్థితి ఇప్పుడు 'పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు' తయారైంది. ఎప్పుడెప్పుడు తగ్గుతాయా అని ఎదురుచూస్తున్న వంట గ్యాస్ ధరలు, తగ్గకపోగా ఒక్కసారిగా భారీగా పెరగడం సగటు మనిషి నడ్డి విరుస్తోంది. గృహ వినియోగ సిలిండర్‌పై రూ. 60, కమర్షియల్ సిలిండర్‌పై రూ. 115 పెరగడం అనేది కేవలం అంకెలు కావు.. అది ఒక పేదవాడి ఆకలి కేక, ఒక మధ్యతరగతి గృహిణి కన్నీటి వ్యధ. ఎక్కడో పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ కొట్టుకుంటే, మన వంటింట్లో మంట ఎందుకు పుడుతోంది..? భారత్ తన గ్యాస్ అవసరాల కోసం సగానికి పైగా ఇతర దేశాల మీద ఆధారపడుతోంది. అక్కడ యుద్ధ వాతావరణం ఉంటే, గ్యాస్ సరఫరా ఆగిపోతుందేమో అన్న భయంతో ప్రపంచ మార్కెట్లో ధరలు పెరుగుతాయి. దాంతో మన దేశంలోని చమురు సంస్థలు కూడా ధరలను పెంచేస్తాయి. గ్యాస్ సిలిండర్ ధర పెరగడాన్ని సామాన్య విషయంగా చూడకూడదు. ఒక సిలిండర్ ధర పెరిగితే అది కేవలం గ్యాస్‌తోనే ఆగదు. హోటళ్లలో టిఫిన్ ధరలు పెరుగుతాయి, భోజనం ఖరీదవుతుంది. బయట దొరికే ఆహార పదార్థాల ధరలు పెరుగుతాయి. రవాణా, సూక్ష్మ పరిశ్రమల ఖర్చులు కూడా పెరుగుతాయి. ఇది పరోక్షంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుంది. దీంతో సామాన్యుడు తన పిల్లల చదువుకో లేదా ఆరోగ్యం కోసమో దాచుకున్న డబ్బును వంట గ్యాస్ కోసం ఖర్చు చేయాల్సి వస్తోందనేది గమనించాల్సిన వాస్తవం.




మన దేశంలో ఒకవైపు ఆర్థికవృద్ధి రేటుపై గణాంకాలు ఆశాజ టనకంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సగటు మనిషి తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని కేవలం ఇంధనం, నిత్యావసరాలకే వెచ్చించాల్సి రావడం గమనార్హం. ఈ లెక్కన తాజా ధరల పెరుగుదల కేవలం ఆర్థిక అంశమే కాదు, అది సామాజిక సంక్షోభానికి దారితీసే అంశంగా కూడా చూడాల్సిన అవసరం ఉంది.

ఇక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' కింద కోట్లాది మంది పేద మహిళలకు కనెక్షన్లు అందాయి. అయితే, ధర రూ. 900 దాటితే, ఆ కనెక్షన్లు కేవలం అలంకారప్రాయంగా మారే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మళ్లీ పొగచూరిన కట్టెల పొయ్యి వైపు మళ్లే పరిస్థితి పెరిగితే ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా వెనకడుగు వేయడమే అవుతుంది. సబ్సిడీలను కేవలం ఉజ్వల లబ్ధిదారులకే పరిమితం చేసినా, పెరిగిన ధరల నేపథ్యంలో వారు కూడా రీఫిల్లింగ్ భారాన్ని భరించలేకపోతున్నారు. ఉజ్వల లబ్ధిదారులకు ధరల్లో మార్పు లేదని చెబుతున్నప్పటికీ, గ్యాస్ రీఫిల్లింగ్ శాతం క్రమంగా తగ్గుతుండటం గమనార్హం. ప్రారంభంలో ఉచిత కనెక్షన్ ఇచ్చినా, పెరిగిన ధరల వల్ల రీఫిల్ చేయించుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వైపు మళ్లుతున్న గ్రామీణ మహిళల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.

భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో దాదాపు 55% దిగుమతులపైనే ఆధారపడుతోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా నెమ్మదించడం వల్ల భవిష్యత్తులో స్టాక్ కొరత ఏర్పడవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో ధరలు ఇంకా పెరుగుతాయనే ఆశతో కొంతమంది డీలర్లు స్టాక్ హోర్డింగ్ (నిల్వ చేయడం) చేసే అవకాశం ఉంది. ఇది సామాన్య వినియోగదారుడికి సిలిండర్ బుక్ చేసినా సకాలంలో అందకుండా చేస్తోంది.

ఈ పరిస్థితులపై గ్యాస్ కొరతను అధిగమిస్తామని ప్రధాన మంత్రి హామీ ఇస్తున్నప్పటికీ ఆచరణ ఎలా ఉంటుందో చూడాల్సిన అంశం. ప్రభుత్వ ప్రతిపక్షాల వాదనలు చూస్తే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఇప్పుడు పశ్చిమాసియా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు పెరిగాయని, ఇది మన ప్రభుత్వం చేతుల్లో లేని అంశమని, చమురు సంస్థలు నష్టాల్లో ఉన్నాయని, దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడాలంటే ధరల సర్దుబాటు తప్పదనే వాదనలు ఉన్నాయి.

ధరలు పెరిగినా 'ఉజ్వల' పథకం లబ్ధిదారులకు ప్రత్యేక సబ్సిడీ ద్వారా రక్షణ కల్పిస్తున్నామని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. అయితే ప్రతిపక్షాలు ఈ ధరల పెంపును 'నిరంకుశ నిర్ణయం'గా అభివర్ణిస్తూ అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు సామాన్యుడిపై భారం వేసే ప్రభుత్వం, ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నిస్తున్నాయి. గ్యాస్పై ఉన్న జీఎస్టీ ఇతర పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరలు వెయ్యి రూపాయలకు చేరువవుతుంటే 'ఉజ్వల' కనెక్షన్లు ఉండి ఏం లాభం..?

పేదవాడు సిలిండర్ నింపుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వాడుతున్నాడని విమర్శిస్తున్నాయి. చమురు కంపెనీల లాభాల కోసం సామాన్యుడిని బలి చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్షం వాదనలో నిజం ఉందనేది అర్థం చేసుకోవాలి. ఏదిఏమైనప్పటికీ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే రాజధర్మం. ఈ రాజధర్మాన్ని పాటించి పెరిగిన ధరల నుంచి ఉపశమనం కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నుల వాటాను తగ్గించాలి.

కంపెనీలు ఇష్టానుసారంగా ధరలు పెంచకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కేవలం అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపకుండా, పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదా పన్నులను హేతుబద్ధీకరించడం వంటి ధైర్యమైన నిర్ణయాలు తీసుకోవాలి. గ్యాస్ కొరత లేకుండా బఫర్ స్టాక్‌ను పెంచాలి.

ఆకాశమే హద్దుగా పెరుగుతున్న ధరల మధ్య సామాన్యుడు ఊపిరి పీల్చుకోవడమే కష్టంగా మారుతున్న పరిస్థితుల్లో యుద్ధాలు ఎక్కడ జరిగినా, ఆర్థిక సంక్షోభాలు ఎక్కడున్నా.. వాటి ప్రభావం పేదవాడి పళ్లెం మీద పడకుండా చూడాల్సిన బాధ్యత పాలకులకుంది. పాలకుల నిర్ణయాలు వంటింట్లో మంటలను ఆర్పేలా ఉండాలి కానీ, సామాన్యుడి కడుపు కాల్చేలా ఉండకూడదు. గ్యాస్ మంటలు ఆరిపోవాలి.. పేదవాడి వంటింట్లో పొయ్యి వెలగాలి. అప్పుడే అది నిజమైన అభివృద్ధి అనిపించు కుంటుంది.

**- రాజేందర్ దామెర (దారా)**

# నదుల పరిరక్షణకు కాలుష్య నియంత్రణ అవసరం



ప్రతి సంవత్సరం మార్చి 14న నిర్వహించే నదుల కోసం అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నదులు, త్రాగునీటి వనరుల పరిరక్షణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. నదుల కాలుష్యం, ఆనకట్టల నిర్మాణం, జీవ వైవిధ్య నష్టం వంటి సమస్యలపై అవగాహన పెంచుతుంది. నదులను సంరక్షించడానికి, నీటి వనరులను స్థిరంగా ఉపయోగించడానికి ప్రభుత్వాలు, సమాజం కలిసి పనిచేయాలని ఇది ప్రోత్సహిస్తుంది. మొత్తంగా, భవిష్యత్ తరాల కోసం నదులను పునరుద్ధరించి రక్షించడానికి ప్రపంచ స్థాయి సహకారాన్ని ఇది ప్రోత్సహిస్తుంది. 2026 సంవత్సరానికి నిర్ణయించిన సారాంశం నీరు మరియు లింగం. ఇది సురక్షితమైన త్రాగు నీరు, పారిశుధ్యం మానవ హక్కులుగా ఉండాలని, అలాగే లింగ సమానత్వాన్ని సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలియ జేస్తుంది. ఇది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు 5 మరియు 6 కూడా మద్దతు ఇస్తుంది.ప్రస్తుతం అధిక కాలుష్యం నదుల స్థిరత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. పరిశ్రమల వ్యర్థాలు, మలినజలాలు, ప్లాస్టిక్, రసాయనాలు నీటిని కలుషితం చేయడం వల్ల నదులు తీవ్రంగా దెబ్బతింటు న్నాయి. దీనివల్ల జలచర మొక్కలు, జంతువులు నష్టపోయి జీవ వైవిధ్యం తగ్గుతుంది, సహజ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. కాలుష్యంతో కూడిన నదీ నీరు తాగితే అనేక వ్యాధులు వ్యాపించి ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలుగుతుంది. నీటిలో అధిక పోషకాలు చేరడం వల్ల యూట్రోఫికేషన్ అనే ప్రక్రియ జరుగుతుంది. దీనివల్ల ఆక్సిజన్ స్థాయి తగ్గి చేపలు, ఇతర జలజీవులు చనిపోతాయి. ప్రపంచంలో అనేక దేశాలు తీవ్రంగా కాలుష్యానికి గురైన నదుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్ వంటి దేశాల్లో అత్యంత కాలుష్యంతో ఉన్న నదులు ఉన్నాయి. కొన్నిదేశాల్లో మాత్రం బలమైన పర్యావరణ చట్టాలు మరియు సమర్థవంతమైన నీటి నిర్వహణ వల్ల నదులు తక్కువగా కాలుష్యానికి గురవుతున్నాయి. కెనడా, నార్వే, ఫిన్లాండ్, స్వీడన్, న్యూజిలాండ్ వంటి దేశాలు తక్కువ కాలుష్యంతో ఉన్న నదుల కోసం ప్రసిద్ధి చెందాయి.

ప్రపంచవ్యాప్తంగా నదుల కాలుష్యం గురించి అనేక అంతర్జాతీయ సంస్థలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నివేదిక ప్రకారం ప్రతిరోజూ సుమారు 2 బిలియన్ టన్నుల మానవ వ్యర్థాలు నదులు, ఇతర నీటి వనరుల్లోకి విడుదల అవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి జలనివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే మలినజలాలలో 80% కంటే ఎక్కువ సరైన శుద్ధి లేకుండా నదులు సరస్సుల్లోకి వదిలివేయబడుతున్నాయి ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్నదేశాల్లోఈ సమస్య ఎక్కువగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కలుషిత నీటి కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 1.8 మిలియన్ మంది మరణిస్తున్నారు. ఆహార వ్యవసాయ సంస్థ నివే టదిక ప్రకారం ప్రపంచంలోని త్రాగునీటి కాలుష్యంలో సుమారు 70% వరకు వ్యవసాయ రంగం కారణం అవుతోంది. ఎరువులు, పురుగుమందులు పశువుల వ్యర్థాలు నదుల్లో కలవడం వల్ల ఈ కాలుష్యం పెరుగుతోంది. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్‌మద్దతుతో చేసిన అధ్యయనాలు నదుల కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా తాగునీటి జీవ వైవిధ్యానికి ప్రధాన ప్రమాదాల్లో ఒకటని హెచ్చరిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు సమాచారం ప్రకారం నీటి కాలుష్యం కొన్ని ప్రాంతాల్లో ఆర్థికవృద్ధిని మూడో వంతు వరకు తగ్గిస్తుంది. ఎందుకంటే ఇది వ్యవసాయం, మత్స్యకార రంగం తాగు నీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. ఓషన్ కన్సర్వెన్సీ



చేసిన పరిశోధన ప్రకారం ప్రతి సంవత్సరం నదుల ద్వారా లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. దీనివల్ల సముద్ర కాలుష్యం మరింత పెరుగుతోంది. వరల్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ నివేదిక ప్రకారం 1970 నుంచి ఇప్పటి వరకు త్రాగునీటి జాతుల జనాభా 80% కంటే ఎక్కువగా తగ్గిపోయింది. దీనికి కాలుష్యం, నివాస ప్రదేశాల నాశనం మరియు ఆనకట్టల నిర్మాణం ప్రధాన కారణాలు.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా శుద్ధి చేయని మలినజలాలు పరిశ్రమల వ్యర్థాల కారణంగా భారతదేశంలో 351 కంటే ఎక్కువ నది భాగాలు కాలుష్యానికి గురైనట్లు గుర్తించారు. ఉదాహరణకు ఎ్చఙ్చ ఖజీఠ్చిట లో ప్రతిరోజూ సుమారు 3 బిలియన్ లీటర్ల శుద్ధి చేయని మలినజలాలు చేరుతున్నాయి. జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకారం భారతదేశంలో ప్రతిరోజూ 70,000 మిలియన్ లీటర్లకు పైగా మలినజలాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిలో సగం మాత్రమే సరైన విధంగా శుద్ధి చేయబడుతున్నాయి. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ చేసిన అధ్యయనాలు గృహ మలినజలాలు, పరిశ్రమల వ్యర్థాలు వ్యవసాయ రసాయనాలు నదుల కాలుష్యానికి ప్రధాన కారణాలని చూపిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం అనేక ప్రాంతాల్లో కలుషిత నీటి వల్ల నీటివల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. గంగా,యమునా,గోదావరి వంటి ప్రధాన నదులు పట్టణ ప్రాంతాల దగ్గర తీవ్ర కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్నాయి. యమునా నది ఢిల్లీలో తన మొత్తం పొడవులో కేవలం 2% మాత్రమే ప్రవహించినప్పటికీ, నగరంలోని సుమారు 70% మలిన జలాలను మోసుకుపోతుంది. నీతి ఆయోగ్ విడుదల చేసిన మిశ్రమ నీటి నిర్వహణ సూచిక ప్రకారం భారతదేశంలోని ఉపరితల నీటిలో సుమారు 70% వరకు కాలుష్యం ఉంది. కాలుష్యంతో నదులు పర్యాటకం, మత్స్యకార రంగం మరియు స్వచ్ఛమైన నీటిపై ఆధారపడే జీవనోపాధులను దెబ్బతీస్తాయి. తద్వారా ఆర్థిక నష్టాలు కలుగు టతాయి. మొత్తంగా, భారతదేశంలో నదుల కాలుష్యం ఆరోగ్యం, పర్యావరణం మరియు ఆర్థిక రంగాలపై తీవ్రమైన ప్రభావాలు చూపుతోంది.

నదుల కాలుష్యాన్ని తగ్గించి నీటి నాణ్యతను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు ప్రారంభించాయి. ప్రారంభ కార్యక్రమాల్లో ఒకటైన గంగా యాక్షన్ ప్లాన్ 1985లో ప్రారంభించబడింది. తరువాత ప్రభుత్వం దేశంలోని ప్రధాన నదులను శుభ్ర పరచడానికి జాతీయ నదుల సంరక్షణ ప్రణాళికను ప్రవేశ పెట్టింది. 2014లో భారత ప్రభుత్వం నమామి గంగే కార్య క్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మలినజల శుద్ధి వసతులు ఏర్పాటు చేయడం,ఉపరితలాన్ని శుభ్రపరచడం, జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమం కింద వందలాది ప్రాజెక్టులు ఆమోదించబడి నీటి నాణ్యతను మెరుగు పరచడం శుద్ధి చేయని మలినజలాలు నదుల్లోకి చేరకుండా నిరోధించడం జరుగుతోంది.

నదుల కాలుష్యాన్ని పర్యవేక్షిం చడానికి కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తరచుగా నీటి నాణ్యతను అంచనా వేస్తూ దేశ వ్యాప్తంగా కాలుష్యానికి గురైన నది భాగాలను గుర్తిస్తుంది. గంగానది పునరుద్ధరణ ప్రాజెక్టు లను అమలు చేయడానికి గంగా నది శుభ్రత కోసం జాతీయ మిషన్ ప్రధాన సంస్థగా పనిచేస్తుంది. ప్రభుత్వం నీటి సం రక్షణ, వర్షపు నీటిసంరక్షణ, నీటి వనరుల పునరుద్ధరణ కోసం జల శక్తి అభియాన్ ను కూడా ప్రారంభించింది. అనేక రాష్ట్రాలు కూడా తమ స్థాయిలో నది పునరుద్ధరణ కార్యక్రమా లను చేపడుతున్నాయి. ఉదాహరణకు ఢిల్లీలో యమునా నది శుభ్రపరిచే ప్రయత్నాలు అహ్మదాబాద్‌లో సబర్మతి నది అభివృద్ధి కార్యక్రమాల్లో మలినజల శుద్ధి కేంద్రాలు నది తీరాభివృద్ధి చేపట్టబడ్డాయి.

ప్రభుత్వం మరిన్ని మలినజల శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేయని మలినజలాలు నదుల్లోకి చేరకుండా చూడాలి. పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేయడం, నదీ తీర ప్రాంతాల్లో ఉన్న నగరాలు, పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, నది తీరాల్లో వృక్షారోపణ తడి మైదానాల పునరుద్ధరణను ప్రోత్సహించడం పండుగలు ఆచారాల్లో పర్యావరణహిత పద్ధతులను ప్రోత్సహించడం నది పరివాహక ప్రాంతాల్లో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, కాలుష్యానికి కారణమైనవారిపై కఠినమైన శిక్షలు విధించడం ద్వారా పరిశ్రమల వ్యర్థాలను నియంత్రించాలి. రసాయన వ్యర్థాలను విడుదల చేసే పరిశ్రమలను కాలుష్య నియంత్రణ మండళ్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. స్థానిక సంస్థలు, ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించడం అవసరం. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌరులు కలిసి పనిచేస్తే భారతదేశంలో నదుల కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛమైన నీటి వనరులను రక్షించవచ్చు.

**(మార్చి 14-నదుల అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవం)**

**- డా. పి.ఎస్. చారి**
8309082823

## మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరోకు ఘన సత్కారం



విశాఖపట్నం/ హైదరాబాద్ మనం న్యూస్ మార్చి 13 ః మనం దినపత్రిక ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో ఎం వి ఎస్ జి తిలక్ కు పత్రిక యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మనం దినపత్రిక ఆంధ్రప్రదేశ్ లో సంచలన కథనాలు ప్రచురిస్తూ ఎంత ప్రజాదరణ పొందుతూ అనేక సమస్యలు పరిష్కరించే దిశగా పయనిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ లో ఉత్తరాంధ్ర ప్రాంతం లో పత్రికను మరింత అభివృద్ధి చేసే విషయమై పత్రిక ఎడిటర్ వీ రమేష్‌తో చర్చించేందుకుగాను తిలక్ హైదరాబాదులో గల ప్రధాన కార్యాలయంలో ఎండి నీ కలిసి పత్రిక అభివృద్ధిపై చేపట్టవలసిన అంశాలను చర్చించారు, అనతి కాలంలోనే ఉత్తరాంధ్ర లో సంచలన కథనాలు ప్రచురిస్తూ, అన్ని ప్రాంతాల్లో పత్రికకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్న ఎం వి ఎస్ జి తిలక్ కృషిని ఎండి అభినందించారు.

ఈ సందర్భంగా మనం దినపత్రిక సిబ్బందితో కలిసి తిలక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ,తెలంగాణ మనం అసోసియేట్ ఎడిటర్ కృష్ణ, ఏపీ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మదనయ్య, ఏపీ తెలంగాణ నెట్వర్క్ ఇన్చార్జ్ విజయ్, తెలంగాణ స్టేట్ బ్యూరో వేదాంత, తెలంగాణ క్రైమ్ బ్యూరో ధర్మ పాల్గొన్నారు.

# పులి సంచారం... భయాందోళనలో ప్రజలు

## ప్రజలను అప్రమత్తం చేస్తున్న టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్

## రాత్రి పహారా కాస్తోన్న అటవీ సిబ్బంది, శంఖవరం గ్రామ రైతులు



శంఖవరం మార్చ్ 13 మనం ప్రతినిధి (జనాసవార్త) ; కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాలలో పులి చక్కర్లు కొడుతుంది. ఎప్పటికప్పుడు గ్రామం మార్చి వేరే గ్రామంలో సంచరిస్తున్న పులి అధికారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తోంది. నియోజకవర్గం లోని శంఖవరం మండలం రాజవరం, మాసంపల్లి గ్రామాల మధ్య సరుగుడు తోటల్లో పులిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు ఇనుప బోను ఉచ్చులను ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ పులి రాజా మరో పక్క గొంధి కొత్తపల్లి వద్ద రహదారిని దాటి శంఖవరం పెద్ద బాపన్న దొర చెరువు సమీపాన సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు . శుక్రవారం సాయంత్రం సమయంలో గొంది కొత్తపల్లి రహదారిలో వెళ్తున్న బడి పిల్లల బస్సులోని విద్యార్థులకు పులి కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.

ఈ పులి రాజా గొంధి కొత్తపల్లి, అచ్చంపేట గ్రామ ప్రాంతాల మధ్య దర్జాగా కొబ్బరి, అరటి తోటల్లో పులి సంచారం స్థానికంగా కలకలం రేపింది. కొబ్బరి తోటలోకి పులి వెళ్లడంతో అటవీశాఖ సిబ్బంది డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కొబ్బరి తోటల సాంద్రత వల్ల పులులు దాక్కునే అవకాశం ఉంది. శంఖవరం గ్రామ రైతులు పొలాలలో పొలం పనుల నిమిత్తం రాత్రులు వెళ్ళరాదని, చెలల్లో ఉంచిన గేదెలు ఆవులను ఇంటి దగ్గరే ఉంచాలని శుక్రవారం రాత్రి రైతులకు అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ హరిబాబు తెలిపారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ మాట్లాడుతూ, ప్రత్తిపాడు నియోజకవర్గంలో పులి సంచరిస్తున్నప్పటి నుండి ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పులి అలజడి వివరాలను తెలుసుకుంటూ గాలింపు చర్యలు చేపడుతున్నారని, పులి ద్వారా నష్టం జరిగిన వారికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామంలో గల రైతులు రాత్రంతా పహారా కాయాలని గ్రామంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రులు ప్రజలు ఆరుబయట నిద్రించరాదని తగు జాగ్రత్తలు తెలిపారు. ఇనుప ఉచ్చు స్థావరాల్లో పులిని బంధించేందుకు కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి డి.రవీంద్ర ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు విశ్వ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారని అన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని శంఖవరం సెక్షన్ అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు లౌడ్ మైక్ ప్రచారం ద్వారా అప్రమత్తం హెచ్చరికలను జారీ చేస్తున్నారని తెలిపారు. రౌతులపూడి అటవీశాఖ అధికారి పైడా శ్యాం కుమార్ నేతృత్వంలోని బృందం అధికారులు రాత్రి పహారా కాస్తున్నట్లు వెల్లడించారు.

## 13, 14వ తేదీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

- అల్లూరి జిల్లా నందిగరువులో 'మాట-మంతీ' కార్యక్రమంలో పాల్గొననున్న డిప్యూటీ సీఎం

విశాఖపట్నం, మార్చి 13:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 13, 14 తేదీల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ప్రాంత ప్రజలతో ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకు 'మాట-మంతీ' కార్యక్రమంలో పాల్గొననున్నారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 13న హైదరాబాద్లోని జూబ్లీ హిల్స్ నివాసం నుంచి బేగంపేట విమానాశ్రయానికి బయలుదేరి అక్కడి నుంచి విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు. అనంతరం నగరంలోని రాడిసన్ బ్లూ హోటల్లో బస చేస్తారు. 14న ఉదయం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ ద్వారా పాడేరు మండలం లగిసపల్లి హెలిప్యాడ్కు చేరుకుని అక్కడి నుంచి ఓనూరు జంక్షన్ వరకు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తారు. తరువాత నందిగరువు గ్రామానికి నడకగా వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన 'మాట-మంతీ' కార్యక్రమంలో పాల్గొని గిరిజన ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకోనున్నారు. కార్యక్రమం అనంతరం లగిసపల్లి హెలిప్యాడ్కు తిరిగి వెళ్లి హెలికాప్టర్ ద్వారా విశాఖపట్నం చేరుకుని, అక్కడి నుంచి విమానంలో హైదరాబాద్కు బయలుదేరి జూబ్లీ హిల్స్ నివాసానికి చేరుకుంటారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

## జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చ్ 13: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాలలో 2026 మార్చ్14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ లోక్ అదాలత్లో న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా ఫోన్: 0891-2560414, 2575046,అలాగే మండల న్యాయ సేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించవచ్చని తెలిపారు.

## నాణ్యమైన ఆహారం తోనే కీళ్ళు,ఎముకలు పటిష్టం

- ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి.
- ప్రజల ఆరోగ్యంపై లీ ఫార్మా,లీ డోమైన్ హెల్త్ ప్రత్యేక దృష్టి.
- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి




గాజువాక,విశాఖపట్నం,మార్చి,13,(మనం న్యూస్)ః ప్రజలు అగోగ్యకరమైన జీవనం సాగించాలంటే పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని,ఎముకలు గట్టి పడేందుకు నాణ్యమైన పదార్థాలు తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా లీ ఫార్మా మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షాపింగ్ మాల్తో కలిసి శుక్రవారం మాల్ ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి.ఈ వైద్య శిబిరం ద్వారా 100 మంది లబ్ధి పొందారు వీరికి హ్యాండ్ గ్రిప్ (Hand grip), బి.ఎమ్.ఐ (BMI), హెచ్.బి (ఏచ్), ఆర్.బి.ఎస్ (RBS), బి.పి (BP), ఎముక ఖనిజ సాంద్రత (Bone Mineral –ensity) మరియు బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ నివేదికలను పరిశీలించి, ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పుల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ కీళ్ళు,ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు వ్యాయామం,నిద్ర,పోషకాలతో కూడిన ఆహారం తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. కీళ్ళు,ఎముకలు ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు గా సరోజిని, మరియు జయలక్ష్మి, డాక్టర్ రావుబాబు, మాధురి మరియు క్రాంతి (న్యూట్రిషనిస్టు) భాగ్యలత (జి.ఎన్.ఎమ్) నవీన్ (సౌత్ ఇండియా షాపింగ్ మాల్ రీజనల్ మేనేజర్), లీ ఫార్మా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నిధులు మంజూరుపై రాష్ట్ర వ్యవసాయ మంత్రికి కృతజ్ఞతలు

### కోటబొమ్మాళి ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు

నిమ్మాడ మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చి 10: కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) భవనం ఆధునికీకరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల కోటబొమ్మాళి ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు మార్కెట్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఛైర్మన్ చాంబర్ మరియు మీటింగ్ హాల్ నిర్మాణానికి రూ. 55 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ నిర్మాణం గేట్ల ఏర్పాటు కోసం రూ. 1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా కార్యాలయ భవనం ఆధునీకీకరణకు రూ. 25 లక్షలు కేటాయించారని చెప్పారు. ఇక చీపుర్లుపాడు వద్ద కొత్త మార్కెట్ యార్డు మంజూరు చేయడంతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 90 లక్షలు కేటాయించడం విశేషమని అన్నారు. మొత్తంగా రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు కావడం ద్వారా కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ మరింత బలోపేతం అవుతుందని, రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీల అభివృద్ధి రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులు సూచించారు. తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును చేధించిన కంచరపాలెం క్రైమ్ పోలీసులు

విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చి 13: విశాఖపట్నంలోని కంచరపాలెం పరిధిలో జరిగిన దొంగతనం కేసును కంచరపాలెం పోలీసులు ఛేదించారు. వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇంచార్జ్ ఏసిపి అన్నేపు నరసింహ మూర్తి. సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.బెట్టింగ్ లకు అలవాటు పడి నగరంలోనీ గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక ఇలా ఆరు ప్రాంతాల్లో వరుస దొంగతనానికి పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇంచార్జ్ ఏసిపి అన్నేపు నరసింహ మూర్తి తెలిపారు. బుచ్చిరాజుపాలెం , గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన రేగిడి కళావతి ఆమె భర్త రేగిడి హరిబాబు , ఆమె సోదరి కుమారుడు కే పవన్ తో కలిసి అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 7న ఆమె భర్త, సోదరి కుమారుడు విధులకు వెళ్లడంతో ఉదయం 8 గంటల సమయంలో ఆమె కుమార్తె లక్ష్మీ నీ స్కూల్ కు తీసుకొని వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. ఈ క్రమంలో ఇంట్లో తలుపులు తెరుచుకొని ఉండడంతో ఆమె ఇంట్లోకి వెళ్లి చూసింది. బీరువా లో సామగ్రి చిందర వందరగా పడి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి వెంటనే ఎయిర్ పోర్టు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు టీంలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో రోజుల వ్యవధిలోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బుచ్చంపేట, సాలూరు మండలం, విజయనగరం జిల్లా కు చెందిన మరడ అరవిందు ( 21 ) గా గుర్తించారు. అతడి వద్ద సుమారు పది లక్షల విలువగల 500 గ్రాముల వెండి వస్తువులు, 60 గ్రాముల బంగారు వస్తువులతో పాటుగా ఒక ద్విచక్ర వాహనం, ల్యాప్టాప్, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో విజయనగరం జిల్లా లో దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించామన్నారు. అతడి నేర ప్రవృత్తి పై విచారణ చేపట్టామని పేర్కొన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐ చంద్రమౌళి, ఎయిర్ పోర్టు క్రైమ్ ఎస్ ఐ రవి కిషోర్, గోపాలపట్నం హెడ్ కానిస్టేబుల్ జి. త్రిమూర్తులు లను అభినందించారు.

## ఎల్జీ ఎక్విప్మెంట్స్ ఆధ్వర్యంలో కాకినాడ కస్టమర్ నెట్వర్కింగ్ సమావేశం




కాకినాడ: ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీ సంస్థల్లో ఒకటైన ఎల్జీ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ కాకినాడలో నిర్వహించిన కస్టమర్ నెట్వర్కింగ్ సమావేశంలో తన డిమాండ్ మ్యాచ్ సిస్టమ్ను పరిచయం చేసింది. గాలి డిమాండ్లో మార్పులు చోటుచేసుకునే సమయంలో ఫిక్స్డ్ స్పీడ్ కంప్రెసర్లు ఎలా పనిచేస్తాయో ఈ నూతన వ్యవస్థ మెరుగుపరుస్తుందని చెప్పారు. ఎల్జీ ఈజీ, ఈక్యూ సిరీస్ ఎయిర్ కంప్రెసర్లతో అనుసంధానమైన ఈ సిస్టమ్ ప్లాంట్లో రియల్టైమ్ అవసరాలకు అనుగుణంగా కంప్రెసర్ డెలివరీని సర్దుబాటు చేస్తుందన్నారు. ఇందుకు అంతర్గత గాలి ప్రవాహాన్ని తెలివిగా తిరిగి ప్రవహించే విధానాన్ని వినియోగిస్తుంది. దీని వల్ల ఫిక్స్డ్ స్పీడ్ యంత్రాల సరళత, దృఢత్వాన్ని కొనసాగిస్తూ వీఎఫ్డీ తరహా శక్తి ఆదా సాధ్యం అవుతుంది. చాలా పరిశ్రమలు ఫిక్స్డ్ స్పీడ్ కంప్రెసర్లపై ఆధారపడుతుంటాయన్నారు. గాలి డిమాండ్ తగ్గినా ఈ యంత్రాలు స్థిరమైన ఉత్పత్తినే కొనసాగిస్తాయి. ఎల్జీ డిమాండ్ మ్యాచ్ సిస్టమ్ ఈ యంత్రాల్లో డైనమిక్ తెలివిని తీసుకొస్తుంది. ప్లాంట్లోని రియల్టైమ్ డిమాండ్ను గుర్తించి కంప్రెసర్ డెలివరీని సర్దుబాటు చేస్తుంది. దీని వల్ల కస్టమర్లు విద్యుత్తును చాలావరకు ఆదా చేసుకోవచ్చు అని చెప్పారు. పరికరాలపై ఒత్తిడి తగ్గుతుంది. భారీ మూలధన వ్యయం లేకుండానే యంత్రాల పనితీరు మెరుగుపడుతుందన్నారు. ఎల్జీ రూపొందించిన డిమాండ్ మ్యాచ్ సిస్టమ్ ప్లాంట్ డిమాండ్కు అనుగుణంగా కంప్రెసర్ డెలివరీని సర్దుబాటు చేసేలా పనిచేస్తుందన్నారు. కంప్రెసర్ లోపల గాలి ప్రవాహాన్ని తెలివిగా తిరిగి ప్రసారం చేస్తూ ప్రెషర్ను స్థిరంగా ఉంచుతుంది. ఆపరేషన్ పరిస్థితుల్లో మార్పులు వచ్చినా అవసరం లేని సైక్లింగ్ను ఇది అడ్డుకుంటుంది. కస్టమర్లకు ప్రధాన ప్రయోజనాలు ఉంటాయన్నారు. 17 శాతం వరకు విద్యుత్తు వినియోగం తగ్గుతుందని, యంత్రభాగాలపై ఒత్తిడి తగ్గుతుంది, ఖర్చు సమర్థత, విద్యుత్ వినియోగం తగ్గడంతో కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు కూడా తగ్గుతాయి, ఈజీ సిరీస్కు 10 సంవత్సరాల ఎయిర్ఎండ్ వారంటీ, ఈక్యూ సిరీస్కు 5 సంవత్సరాల వారంటీ ద్వారా విభిన్నతతో కూడిన, విలువ ఆధారిత పరిష్కారాలను అందించే వ్యూహాన్ని ఎల్జీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. కస్టమర్లు యాజమాన్య ఖర్చును తగ్గించుకునే అవకాశాన్ని ఇది కల్పిస్తుంది. అని చెప్పారు.

## తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు నిర్వహణ



శ్రీకాకుళం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చి 13: తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ పాల్గొని మొల్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొల్ల కవిత్వం ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె రచనలు తెలుగు భాషకు అమూల్యమైన సంపదగా నిలిచాయని తెలిపారు. ఆమె రచనలు అనాటి మహిళల్లో చైతన్యం, జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకుని గొప్ప వ్యక్తుల ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఓ గోపీనాథ్, సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ నర్సింగరావు తదితర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర మాజీ డీజీపీ

# హెచ్‌జే దొర కన్నుమూత



హైదరాబాద్, మార్చి 13 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం నిమ్స్‌లో డయాలసిస్ చేయించుకుని ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్రూమ్ లోపడిపోయారు. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్సుకు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్జే దొర జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎకనమిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన.. 1965లో ఐపీఎస్లో చేరారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్లో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా హింసను తగ్గించేందుకు విశేష కృషి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గానూ 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' అవార్డు అందుకున్నారు.

డీజీపీగా పదవీ విరమణ చేసిన తర్వాత 2002న సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ గానూ సేవలందించారు. 'ఇంపాక్ట్ ఆఫ్ ట్రైనింగ్ ఆన్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఐపీఎస్ ఆఫీసర్స్', 'ఎన్టీఆర్తో నేను' అనే రెండు పుస్తకాలు రాశారు. అంతేకాకుండా 'జర్నీ థ్రూ ట్రబులెంట్ టైమ్స్' పేరిట ఆత్మకథ రాశారు.

## అలాంటి అధికారి 'దొర'కడు



- ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం
- దొర మృతి తీరని లోటుః కేసీఆర్

హైదరాబాద్,మార్చి 13(మనం,ప్రత్యేక ప్రతినిధి)ః మాజీ డీజీపీ హెచ్.జె. దొర మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్, డీజీపీగా హెచ్‌జె దొర అందించిన సేవలను తెలుగు రాష్ట్రాల సీఎంలు గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంతో పాటు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైతం హెచ్ జె దొర మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో పలు హోదాల్లో బాధ్యతలను చేపట్టి, వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టారని వారు గుర్తు చేశారు.పోలీస్ శాఖ అంటే కేవలం నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాదు, ప్రజలతో మమేకమై వారి నమ్మకాన్ని చూరగొన్నప్పుడే ఆ వ్యవస్థకు పరిపూర్ణత లభిస్తుందని నమ్మిన అధికారి దివంగత డిజిపి హెచ్.జె.దొర అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ప్రజా సంబంధాల విభాగం, పోలీస్ పి.ఆర్.ఓల వ్యవస్థ ఆయన దూరదృష్టికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోందని తెలిపారు. మాజీ డీజీపీ హెచ్‌జె దొర మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీస్ సంక్షేమ సంఘం నాయకులున్నారు.

# వంట గ్యాస్ కొరత లేదు



- వినియోగదారులు ఆందోళన వద్దు
- వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం
- బాట్లింగ్, సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదు
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక

(విజయవాడ రూరల్,మార్చి,13,మనం న్యూస్): జిల్లాలో వంట గ్యాస్కు కొరత లేదని.. బాట్లింగ్, సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నించినా, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్లో ఆర్డీవోలు, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) బాట్లింగ్ ప్లాంటును ఆకస్మికంగా సందర్శించారు. ప్లాంటు అధికారులతో సమావేశం నిర్వహించి ప్లాంటు కార్యకలాపాలను, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో అవసరానికి సరిపడా ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, సరఫరా ప్రక్రియ కూడా సజావుగా కొనసాగుతోందని అధికారులు కలెక్టర్కు వివరించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఉన్నట్లు కొన్ని అపోహలు వ్యాప్తి చెందుతున్నాయని, అలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గ్యాస్ సరఫరా విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, సరఫరా సంస్థలు వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మనదగ్గర ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ మూడు బాట్లింగ్ ప్లాంటులు ఉన్నాయని.. రోజుకు లక్షల్లో బాట్లింగ్ చేసే సామర్థ్యం వీటికి ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో రోజుకు 16 వేల సిలిండర్లు అవసరం కాగా.. ఏ సమయంలోనైనా దాదాపు 25,500 సిలిండర్లు సిద్ధంగా ఉంటాయని వివరించారు. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఉంటే ముందే తెలియజేస్తామని తెలిపారు. బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏజెన్సీలు కూడా అనవసరంగా ఎవరినీ ఆందోళనకు గురిచేయొద్దని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే క్రిమినల్ కేసులు కూడా పెట్టేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9154970454కు కాల్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో టీవీ సతీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు తదితరులు ఉన్నారు.

## స్వర్ణాంధ్రలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు




నరసాపురం, మార్చి 13 (మనం న్యూస్): నరసాపురం మండలం సీతారామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ పమిడి శ్రీనివాసరావు ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమైనదని ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో హ్యాకింగ్, ఫిషింగ్, డేటా చోరీ వంటి సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, పాస్వర్డ్లు, ఆన్లైన్ ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవడానికి విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బలమైన పాస్వర్డ్ వినియోగం, రెండు దశల ధృవీకరణ, అనుమానాస్పద లింకులు మరియు ఇమెయిల్స్ను ఓపెన్ చేయకుండా ఉండటం వంటి భద్రతా పద్ధతులను పాటించడం చాలా అవసరమని వివరించారు. సైబర్ దాడుల నుండి రక్షణ పొందడానికి అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం రెండూ అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి. సత్యనారాయణ, ట్రెజరర్ కె. వేంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. గోపిచంద్, ఏఐ అండ్ ఎమ్ ఎల్ విభాగాధిపతి డాక్టర్ బొమ్మ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం

- పాల్గొన్న పొత్తూరి రామరాజు



నరసాపురం, మార్చి 13 (మనం న్యూస్): ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతోనే ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందిన ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలో తగిన పరిష్కారం చూపడం జరుగుతుందని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పొత్తూరి రామ రాజు పాల్గొని నియోజకవర్గ ప్రజల నుండి సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడం వారి కష్టాలలో అండగా నిలవడం తెలుగు దేశం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు, పెంద్ర శ్రీనివాస్, తిరుమాని హేమంత్, దొంగ మురళి, వెన్నా బాబురావు, అందే రామకృష్ణ, నాగిడి రాంబాబు, జట్ల నాగేశ్వరరావు, పడవల సత్యనారాయణ, తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ, చీకట్ల కనకదుర్గ, అలివేలు మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

## చెయ్యేరులో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమం




కాట్రేనికోన మార్చి 13 మనం ప్రతినిధి : కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పాల్గొని రైతులకు ఆర్థిక సహాయాన్ని లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం సహాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తూ రైతులకు మరింత మద్దతు కల్పిస్తోందని తెలిపారు ముమ్మిడివరం నియోజకవర్గంలో మూడో విడత ఆర్థిక సహాయంగా మొత్తం 23,555 మంది రైతులకు రూ. 13.06 కోట్ల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మొత్తం రూ.20,000 వరకు పెట్టుబడి సహాయం అందించబడుతుందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏ ఎం సి చైర్మన్ భాగ్య శ్రీ, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి సురేష్, నడింపల్లి సుబ్బరాజు, చెల్లి అశోక్, సుధా బాబూ రావు, త్సవట పల్లి నాగు, శ్రీనివాస్, గుత్తుల మహా లక్ష్మి, విత్తనాల బుజ్జి ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, తహసీల్దార్ రవి కిరణ్, ఏ ఓ మృదుల, ప్రశాంత్ కుమార్ కూటమి నేతలు రైతు సోదర సోదరీమణులు రైతు కార్మికులు, కౌలు రైతులు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ మూడో విడత సంబరాలు



కోటనందూరు మార్చి 13 మనం న్యూస్: జిల్లా కోటనందూరు మండలం కోటనందూరులో తెలుగుదేశం పార్టీ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వన్ లో రైతులు నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పి ఎం కిసాన్ మూడో విడత చెక్కు విడుదల లైవ్ కార్యక్రమంలో పాల్గొని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడుకు , స్థానిక శాసన సభ్యురాలు యనమల దివ్య కు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంకమ రెడ్డి వెంకటరమణ, డాక్టర్ పల్ల రాము, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, దార్ల గోపి, పంపనబోయిన ఎర్రయ్య, జాన్ విక్టర్, పంపన బోయిన శివన్నారాయణ, కొరుప్రోలు రఘు, పల్లకిషోర్, కడితి చిన్న నూకరాజు, సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- కోస్టల్ సి.ఐ. నవీన్




నరసాపురం, మార్చి 13 (మనం న్యూస్): యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని అంతర్వేది కోస్టల్ పోలీస్ స్టేషన్ సిఐ ఎ. నవీన్ నరసింహ మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వై.ఎన్ కళాశాల సామాజిక సేవాకేంద్రం ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నరసింహమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని తీర ప్రాంతాలలో డ్రగ్స్ వాడకం, అక్రమ రవాణాపై ప్రభుత్వం, పోలీసు శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా తీరప్రాంత జిల్లాలలో యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల దొందా జరుగుతుందని విద్యార్థులను ప్రలోభ పెట్టి మాదకద్రవ్యాల వైపు తీసుకువెళ్తారని వాటికి బానిసై మీరు విచక్షణ జ్ఞానాన్ని కోల్పోతారని వివరించి కొన్ని ఉదాహరణ లు తెలియజేశారు. మీ చుట్టుపక్కల ఎవరైనా మాదక ద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా తక్షణమే తమకు సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు. తీరప్రాంతాల ప్రజలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సరదాగా బీచ్కి వెళ్లి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన వారిని మనం చూస్తున్నామని కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిస్వీ రంగారావు, కోస్టల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. సోమశేఖర్ రెడ్డి, ఏ.ఎస్.ఐ ఫాతిమా పర్వీన్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ రాజ్ కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాగ్రహాన్ని ఐక్యం చేసి ఉద్యమిస్తాం




నరసాపురం, మార్చి 13 (మనం న్యూస్): ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించలేని ప్రభుత్వం సిగ్గుపడాలని రాష్ట్రంలో ప్రభుత్వంపై ఉన్న ప్రజాగ్రహాన్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి హెచ్చరించారు. సిపిఎం పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జే.ఎన్ వి గోపాలన్ నేతృత్వంలో చేపట్టిన ప్రజాచైతన్య పాద యాత్ర శుక్రవారం నరసాపురం మండలంలో 16వ రోజు కొనసాగింది. పట్టణంలో బిజిబియస్ ఉమెన్స్ కాలేజీ లెక్చరర్లు కాలేజీ కాలేజీని కాపాడాలని, చేనేత కార్మికులు వృత్తి రక్షణ, సహాయం కోసం, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఉద్యోగులు వేతనాలు పెంచాలని, రుస్తుంబాధ ప్రభుత్వ కాలనీ వాసులు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాదయాత్ర బృందానికి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీరు కూడా అందించని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటన్నారు. జిల్లాలో అనేక చోట్ల మంచినీరు కాలుష్య కారకాలయ్యాయని ఇలాంటి చోట్ల మంచినీటిని శుభ్రపరిచి ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, పి పూర్ణ, ఎ అజయ కుమారి, సూర్నీడు వెంకటేశ్వరరావు, కె.క్రాంతి బాబు, మామిడిశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు.

## 15న విజయవాడలో జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 9 ఆడిషన్స్




విజయవాడ, మార్చి13 (మనంన్యూస్): ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 9 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 8 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 9 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ వేదికగా తమ నటనతో అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం( మార్చి 15న) రోజు, నలంద విద్యానికేతన్, డీ.నెం. 40-9-44/1, బెంజ్ సర్కిల్ దగ్గర, ఆచార్య రంగా నగర్, విజయవాడ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు నిర్వహించబడతాయి.


## రైతుల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి



- ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

మొగల్తూరు, మార్చి 13 (మనం న్యూస్): రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ 3వ విడత కార్యక్రమం శుక్రవారం నరసాపురం నియోజకవర్గం లోని మొగల్తూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి పాల్గొని అన్నదాత సుఖీభవ మూడో విడతలో భాగంగా 11965 మంది రైతులకు మంజూరైన ఆరు కోట్ల 78 లక్షల రూపాయలు విలువైన చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులకు ఆర్థికంగా తోడ్పడటానికి కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ముద్రగడ గిరిబాబుకి ఘన స్వాగతం



ఏలేశ్వరం,మార్చి,13:-(మనం న్యూస్ ): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబుకు గ్రామ వైసిపి నాయకులు సఖిరెడ్డి బుజ్జి, పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం పలికారు. ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టినతర్వాత మొట్ట మొదటిగా మర్రివీడు పర్యటనకు వచ్చిన ముద్రగడ గిరిబాబుకు భారీ బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. గ్రామ వీధుల్లో బైక్ ర్యాలీతో తమ అభిమాన నేత ముద్రగడ గిరిబాబును ఊరేగింపుగా కొనసాగారు. జై ముద్రగడ అంటూ నినాదాలు చేపడుతూ, సఖిరెడ్డి చిట్టిబాబు నివాసం వద్దకు ర్యాలీగా తరలివెళ్లారు. తమ అభిమాన నేతకు సాలువా కప్పి జై ముద్రగడ అంటూ నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ, అత్యంత అభిమానంతో స్వాగతం పలికిన,మర్రివీడు గ్రామ వైసిపి పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి పార్టీ బలోపేత దిశగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నన్ను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. గొల్లపల్లి కాశి, గొల్లపల్లి సురేష్, సఖి రెడ్డి బుజ్జి, సఖిరెడ్డి రాహుల్ గాంధీ, పలికెల బ్రహ్మం,అంజి, రామారావు, వీరబాబు, ధర్మ, వెంకన్న రాజు, లోవ రాజు, అప్పారావు, దొరబాబు, కాలారీ సత్తిబాబు, చంటిబాబు, కోరాడ దుర్గ, రామకృష్ణ, కొండబాబు, రమణిపేట రాజు, దొర, సతీష్ తదితర వైసిపి పార్టీ శ్రేణులు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ గోదాంను తనిఖీ చేసిన జెడ్ఎం టీఏఎంటీ అధికారులు

గొల్లప్రోలు, మార్చి13(మనం ప్రతినిధి): గొల్లప్రోలు పట్టణ రాయవరం రోడ్డులో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో శుక్రవారం విజిలెన్స్ తనిఖీలు నేపథ్యంలో గిడ్డంగుల మేనేజర్ పిడిఎస్ బియ్యం మాఫియా కుమ్మక్కై మీడియా విధులకు అడ్డంకులు సృష్టి స్తూసమస్యను పక్క దారి పట్టించే0దుకు శతవిధాల ప్రయత్నించిన గొల్లప్రోలు సివిల్ సప్లై గోదాముల సిబ్బంది ఎట్టకేలకు క్వాలిటీ చెకింగ్ అధికారులు దొడ్డి దారిన వారి వారి ఖరీదైన వాహనాలలో పలాయినం సిత్తగించారు మీడియాని చూసిన అధికారులు రేషన్ బియ్యం మాఫి యా దారులు అసలు విషయాన్ని పక్కదారి పట్టించేందుకు మీడియాపై ఎదురుదాడికి సిద్ధమయ్యే ప్రయత్నం కొనసాగించారు. ఏదేమైనా గొల్లప్రోలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో అసలు ఏం జరుగుతుంది ఎంత దోపిడీ అన్నది డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది మీడియాను చూసి అధికారులు మెల్లగా జారిపోవడం సమాజానికి సిగ్గుచేటని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఆరోగ్యం,వ్యాధులుపై అవగాహన కార్యక్రమం



అమలాపురం మార్చి 13:మనం న్యూస్ : ఉద్యోగస్తులు తమ దైనందిన జీవితంలో బీపీ మరియు షుగర్ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన ఆహారం, వ్యాయామం, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షల ద్వారా వాటిని నియంత్రించుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి నిశాంతి పేర్కొన్నారు స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవారం సాయంత్రం రెవెన్యూ ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ఉద్యోగులు విధి నిర్వహణ తమ దైనందిన జీవితంలో వ్యాధుల గుర్తింపు నివారణ చర్యలపై ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు మరియు డాక్టర్ కారం రవితేజ జిల్లా వైద్య శాఖ అధికారి దుర్గారావు దొర లతో అవగా హన కార్యక్రమం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనశైలిలో పని ఒత్తిడి, శారీరక శ్రమ లేక పోవడం ఆహారపు అలవాట్ల వల్ల రక్తపోటు, చక్కెర వ్యాధి వంటి వ్యాధులు కాని వ్యాధులు ప్రతి కుటుం బంలోనూ కని పిస్తున్నాయ న్నారు..ఈ వ్యాధుల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి జీవ నశైలిలో మార్పులు తప్పనిస రన్నారు రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, యోగా లేదా సైక్లింగ్ వంటివి వ్యాయామం చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయ న్నారు.ధ్యానం తగి నంత నిద్ర మానసిక ఒత్తిడిని తగ్గించి, రక్తపోటు పెరగకుండా చూస్తాయన్నా రు.ఆహారంలో ఉప్పు వాడ కాన్ని తగ్గించడం వల్ల రక్తపోటు అదుపులో ఉం టుందన్నారు నిల్వ ఉంచిన పచ్చళ్ళు, జంక్ ఫుడ్స్కు దూరంగా ఉండా లన్నారు పండ్లు, పచ్చని ఆకుకూరలు, తృణధాన్యా లు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగ కుండా ఉంటుందన్నారు.ముందస్తు గుర్తింపు పరీక్షలు తప్ప నిసరిగా చేయించుకోవా లన్నారు.30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి రక్తపోటు మరియు షుగర్ లెవల్స్ పరీక్షించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కె కాశీ విశ్వేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి రామానాయుడు
- 14,458 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 8.19 కోట్లు జమ



**పాలకొల్లు, మార్చి 13,మనం ప్రతి నిధి:** వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్లో రైతులు బాగుంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గంలో 14,458 మంది రైతులు 8.19 కోట్లు అందుకోనున్నట్లు చెప్పారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలమై అన్నపూర్ణగా విరాజిల్లుతుందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. రైతే రాష్ట్రానికి వెన్నెముక అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు రైతులను అక్కున చేర్చుకుని అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. ఎన్నికల సమయంలో అన్నదాతలకు ఇచ్చిన హామీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టు 2న మొదటి విడతగా రూ.3174 కోట్లు, నవంబర్ 19న రెండో విడతగా రూ.3135 కోట్లు, నేడు మూడో విడతగా రూ.2675.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు మొత్తం రూ.8985.41 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.6560.18 కోట్లు, పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.2425.23 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 అందించేలా కేంద్రం రూ.6,000 ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 జతచేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు చేపడుతోందని ఆయన చెప్పారు. గ్లోబల్ ఉద్యాన హబ్ ఏర్పాటు, ఉద్యాన రైతులకు ప్రోత్సాహకాలు, 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, కోకోనట్ సిటీ ఏర్పాటు, ప్రకృతి వ్యవసాయ విస్తరణ, ఆయిల్ ఫామ్ రైతులకు మద్దతు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీలు, పాడి రైతులకు ప్రోత్సాహకాలు వంటి చర్యలు రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ, ఏఐ ఆధారిత డిజిటల్ సేవలు వంటి ఆధునిక పద్ధతులు అమలు చేయడంలో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. మాయమాటలతో మళ్లీ ప్రజల ముందుకు వచ్చే ప్రయత్నాలను రైతులు గమనించాలని, పనిచేసే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు,ఏ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, ఉన్నమట్ల కబరద్ది , ఎర్రంశెట్టి పద్మారావు, ఆర్డీవో దాసి రాజు,సర్పంచ్ దిడ్ల మణి వజ్రం,ఏడిఏ పి మురళీకృష్ణ, పెనుమత్స రామభద్రరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు,, మామిడి శే ట్టి పెద్దిరాజు, , పెచ్చెట్టి బాబు, సొసైటీ అధ్యక్షులు వడ్డే సోమ్ చంద్రశేఖర్, పెనుమత్స సత్యనారాయణ రాజు, డేగల సత్యనారాయణ, రుద్ర రాజు సత్యనారాయణ రాజు, ఇనుకొండ వెంకటేశ్వర్ రావు, దేవల్ల ప్రసాద్,,కామిశెట్టి రంగారావు,ఇంటి శ్రీరాముడు, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం వి మురళి , ఎల్లపు లోకేశ్వరరావు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు, నీటి సంఘ అధ్యక్షులు డిస్ట్రిబ్యూటర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మానసిక ఆరోగ్యంపై అవగాహన సమావేశం



**పెనుమంట్ర, మార్చి 13 మనం న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పెనుమంట్ర కార్యాలయంలో మానసిక ఆరోగ్యం, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపివో శ్రీమతి ఏ. కృష్ణకుమారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ కుటుంబంలోని ప్రతి మహిళ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. మానసిక అనారోగ్యాన్ని కూడా శారీరక అనారోగ్యంలాగే భావించి వైద్యులను సంప్రదించి అవసరమైన సహాయం పొందాలని సూచించారు. ఒత్తిడులు, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని అవగాహన కల్పించారు.వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు వైద్య సేవలు, సైకో సోషల్ కౌన్సిలింగ్, న్యాయపరమైన సలహాలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్లైన్ నంబర్ 181 24 గంటలు అందుబాటులో ఉంటుందని వివరించారు. గృహహింసకు గురైన మహిళలకు అండగా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గృహహింస నిరోధక చట్టం 2005 గురించి వివరించారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీకి ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. హింసను మౌనంగా భరించాల్సిన అవసరం లేదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సి.హెచ్ ధనలక్ష్మి, సైకో సోషల్ కౌన్సిలర్ ఎం. సూర్యప్రభ, సూపర్వైజర్లు వి.ఎం.ఎం. రూతుకుమారి, టీ. పోసమ్మ, డి.వి.ఎస్.ఆర్.ఎస్. కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పది పరీక్షలుకు అన్ని వసతులు కల్పించండి




**కాట్రేనికోన మార్చి 13 మనం ప్రతినిధి:** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిస్ట్రిక్ట్ స్కూల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి. నాగేశ్వరరావు మరియు ఏ సి ఓ ఎడిషనల్ కో.ఆర్డినేటర్ సమగ్రశిక్ష మమ్మీ ఇరువురి ని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్ మర్యాద పూర్వకంగా కలిశారు ఈ నెల 16 వ తేదీన నుండి ప్రారంభం కానున్న పదోవ తరగతి పరీక్ష కేంద్రాలు వద్ద విద్యార్థులుకు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు అవసరమైన వసతులు, పరీక్ష కేంద్రాలు వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తు మొదలగు అంశాలను చర్చించి అవసరమైన వసతులు కల్పించి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలనీ జిల్లా విద్యాశాఖ అధికారులను కోరినట్లు వెంట్రు సుధీర్ తెలిపారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం

**అల్లవరం మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి:** అల్లవరం మండలపరిష్యత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు పై అధికారులు వివరించాలని కోరారు.పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి 50 లక్షలు నిధులు తో గ్రామాల అభివృద్ధి చేయడం జరుగుతుంది అని పంచాయతీ రాజ్ అధికారి సమావేశం లో వివరించారు.అయితే అల్లవరం ఎంపీటీసీ సభ్యురాలు నిచ్చెనకోళ్ల మౌనిక మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ రాజ్ అధికారులు చేస్తున్న అభివృద్ధి గురించి మాకు సమాచారం లేదని, మాకు తెలియపరచాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ లో ఎటువంటి గృహాలు శాంక్షన్ కాలేదని సర్వే చేసి గృహాలపై నివేదికను పంపించామని త్వరలో నిధులు శాంక్షన్ అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు.డ్రైన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సునీత మాట్లాడుతూ పలు డ్రైన్ మరమ్మతులు చేపట్టామని వివరించారు.ఆక్వా చెరువులు సాగు చేస్తున్న రైతులు సజ్జు డ్రైన్ లోకి తోడేస్తున్నారని మీరు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నించారు.తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులను బట్టి నోటీస్ లు ఇచ్చామని అన్నారు. తహసీల్దార్ నరసింహ రావు మాట్లాడుతూ కొత్తగా రేషన్ కార్డు లు దరఖాస్తు చేసుకోవాలనుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలని , యాడింగ్ చేసుకోవాల్సిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ 14 సంవత్సరాలు లోపు పిల్లలకు క్యాన్సర్ రాకుండా టీకా ను వేయించుకోవాలని అన్నారు.బెండమూరులంక హాస్పిటల్ లో 31 మందికి వైద్య పరీక్షలు చేయగా ఒక క్యాన్సర్ కేసు నమోదు అయ్యిందని తెలిపారు.విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ పదవతరగతి పరీక్ష కు విద్యార్థులు 590 మంది పరీక్షకు హారవుతున్నారని ,అల్లవరం ,కొమరగిరిపట్నం ,దేవగుప్తం పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. సర్పంచ్ ల పదవి కాలం ఏప్రిల్ 2 తో ముగియనుండడం తో సర్పంచ్ లకు ఘనంగా ఎంపీపీ,జడ్పీటీసీ,వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ లు చేతులు మీదగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొనుకు గౌతమి,వైస్ ఎంపీపి లు వడ్డీ గంగ,ముత్యాల రామకృష్ణ ,ఎంపిడిఓ ,సర్పంచ్ లు ,ఎంపీటీసీ సబ్యులు,అధికారులు,పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలించిన ప్రముఖ పరిశ్రమకవేత్త



**కోటనందూరు, మార్చి 13(మనం న్యూస్):** కాకినాడ జిల్లా తుని నియోజక వర్గం కోటనందూరు మండలం బొద్దవరం గ్రామంలో వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం దాతల సహాయంతో జరుగుతుంది, నిధుల కొరతతో ఆలయ నిర్మాణం జాప్యం కావడంతో బద్దవరం గ్రామానికి చెందిన కర్రీ స్వామి, మరియు గ్రామ ప్రజలు పిలుపు మేరకు రాజమండ్రి పట్టణానికి చెందిన సంపర సుధాకర్, వినాయక వర్మ, వారి మిత్రులు ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలన చేసి తనవంతు భగంతుడి గుడి నిర్మాణంలో ధనసహాయం చేస్తానని దేవుడికి చేసిన సేవ ఎన్నడు పోదని తన వంతు సహాయాన్ని అందిస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామ ప్రజలు మహిళలు, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రావులపాలెంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరాలు



**రావులపాలెం, మార్చి 13, మనం న్యూస్:** రావులపాలెం మండలంలోని పది పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విక్టరి బజార్స్ ప్రైవేట్ లిమిటెడ్, అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సంయుక్తంగా ఉచిత దంత వైద్య శిబిరాలను శుక్రవారం నిర్వహించాయి. ఈ శిబిరాల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, పంటి సమస్యలను గుర్తించి ఉచితంగా చికిత్స అందించారు. రావులపాలెం మండలంలోని 10 పాఠశాలల్లో నిర్వహించిన ఈ శిబిరాల్లో సుమారు 2500 మంది విద్యార్థుల్లో పంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యులు డాక్టర్ రేవతి అపర్ణ, డాక్టర్ విశ్వనాథ్ తెలిపారు. విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజూ సరైన విధంగా ఎలా బ్రష్ చేసుకోవాలో కూడా వివరించారు. పళ్ళ సమస్యలను చిన్నవిగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని, చిన్న వయసులోనే సమస్యలను గుర్తించి చికిత్స పొందితే భవిష్యత్తులో పళ్ళు ఊడిపోవడం వంటి ప్రమాదాలను నివారించవచ్చని వారు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని విక్టరి సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సేవలను అందిస్తున్న విక్టరి సంస్థల అధినేత గొలుగూరి వెంకటరెడ్డితో పాటు అపెక్స్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యులను విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## జాతీయ శతాధిక కవి సమ్మేళనానికి
# విశిష్ట అతిథిగా డా.సాదే బాలచందర్



**పెనుగొండ మార్చి 13 మనం న్యూస్ :** నాలుగు దశాబ్దాలుగా సాహిత్య సేవ చేస్తూ వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తూ తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతూ పలు ప్రపంచ రికార్డులు, అంతర్జాతీయ అవార్డులు సాధిస్తూ తెలుగు బుక్ ఆఫ్ రికారడ్స్ లో హ్యాట్రిక్ సాధించిన ప్రముఖ కవి రచయిత ఆంధ్రోపన్యాసకులు మోటివేటర్ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ కార్యదర్శి సాహితీ సామ్రాట్ డాక్టర్ సాదే బాలచందర్ ను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట సూర్య ప్రకాశరావు కళ్యాణమండపం వేదికపై చైతన్య సారస్వత పరిషత్ శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మార్చి 15వ తేదీన జరగనైయున్న జాతీయ శతాధిక కవి సమ్మేళనం మరియు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవమునకు ₹విశిష్ట అతిథిగా₹ జిల్లా కన్వీనర్ బివివి సత్యనారాయణ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలార్జున కోనసీమ జిల్లా కార్యవర్గం ఆహ్వానపత్రం అందించినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరులకు తెలియజేశారు.

# పేద విద్యార్థినులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు సాయం



**పాలకొల్లు, మార్చి 13,మనం ప్రతినిధి :** పాలకొల్లు పట్టణం లో జూనియర్ ఇంటర్ చదువుతున్న బూరుగుపల్లి గ్రామానికి చెందిన పేద ప్రతిభావంతురాలైన విద్యార్థిని ముళ్ళపూడి సిరి దీపిక కు 6 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం తో పాటు పట్టణానికి చెందిన సీనియర్ ఇంటర్ చదువుతున్న ధనలక్ష్మి అనే పేద విద్యార్థిని అనారోగ్యం తో బాధ పడుతూ వైద్య చికిత్స పొందుతుండడంతో 8 వేల రూపాయల మందులను క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు శుక్రవారం సాయంత్రం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అందరినీ సంపూర్ణ అక్షరాస్యులుగా
# తీర్చిదిద్దడమే అక్షరాంధ్ర ప్రధాన లక్ష్యం



**కాట్రేనికోన మార్చి 13 మనం ప్రతినిధి:** సమాజంలోని అందరిని సంపూర్ణ అక్షరాశులుగా తీర్చిదిద్దడమే అక్షరాంధ్ర ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కాట్రేనికోన మండల సమాఖ్య కార్యాలయం నందు అందరు అంగన్వాడీ టీచర్స్, వీవోఏ లు తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 15 న జరుగు అక్షరాంధ్ర (ఉల్లాస్) అభ్యాసకులకు నిర్వహించే ఫైనల్ ఎగ్జామ్స్ లో తీసుకోవలసిన సూచనలు, విధి విధానాలను గురించి ఎంపీడీఓ తెలియజేయడం జరిగింది. మరియు ఎగ్జామ్ మెటీరియల్ అందజేయడం జరిగింది.సదరు కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ సూర్య నారాయణ రాజు, ఏపీఎం శ్రీనివాస్ రాజు, ఏపీవో చంద్రమోహన్, అంగన్వాడీ టీచర్స్, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# ప్రజా విద్యా 'కార్యక్రమం ' పై ఉపన్యాస, వ్యాసరచన పోటీలు



**కాట్రేనికోన మార్చి 13 మనం ప్రతినిధి :** ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజా విద్యా కార్యక్రమము'ను అనే అంశమునకు సంబందించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను అమలాపురం సమీపంలో చెయ్యేరు నందుగల శ్రీనివాసు అటానమస్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించుటకు ఆ సంస్థ రాష్ట్ర స్థాయి డైరెక్టర్ కే వీఐ సి , విశాఖపట్టణం కు చెందిన డ్చా ఎస్ . గ్రేప్, నోడల్ ఆఫీసర్ డి. సుబ్రహమణ్యం, కోనసీమ డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. రాంబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్ర స్థాయి డైరెక్టర్ ఎస్ . గ్రేప్ మాట్లాడుతూ, ప్రజావిద్యా కార్యక్రమములు, సమాజంలోని ప్రతివ్యక్తికి, అక్షరాస్యత, నైపుణ్యములు. ' మరియు జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయని, జాతీయ విద్యావిధానం 2020 ద్వారా సార్వత్రిక విద్య నాణ్యమైన అబ్యాసం.మరియు డిజిటల్ ఏకీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని విద్యార్థుల్లో అవగాహన కల్పించుటయే దీని లక్ష్యం అని వివరించారు .విద్యార్థులు కు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలోకళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డి వి ఎన్ ఎస్ వర్మ , పాలకవర సభ్యులు సందీప్ లు వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గున్నారు .

# రైతులు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం మార్చి 13 మనం న్యూస్ ప్రతినిధి:** అల్లవరం మండలం మహిళా సమైక్య మీటింగ్ హాల్ నందు జరుగుతున్న అన్నదాత సుఖీభవ జూమ్ మీటింగ్ కార్యక్రమానికి అమలాపురం ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు పాల్గొని మాట్లాడారు.రైతులు సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 వేలు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తో కలిపి ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చారు అని అన్నారు.మొదటి విడత రాష్ట్ర ప్రభుత్వం 5000 పీఎం కిసాన్ 2 వేలు ,రెండవ విడత 5000, పీఎం కిసాన్ 2 వేలు,మూడవ విడత రాష్ట్ర ప్రభుత్వం 4 వేలు, పీఎం కిసాన్ 2 వేలు,విడుదల చేయడం జరిగిందనీ అన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు,అన్ని నెరవేర్చే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు. రోడ్లు,త్రాగు నీరు, వైద్యం, అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు రాజు,గోపిరాజు,చంద్ర మౌళి, బాబీ,కూటమి నాయకులు ,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

- పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి



**జగ్గంపేట మార్చి 13 (మనం న్యూస్):** పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర -- రచ్చబండ' కార్యక్రమం నేడు జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో జరిగింది.ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలు షర్మిళా రెడ్డికి వివరించారు, వారానికి ఐదు రోజులు కూలీ చేస్తే 500, 600 మాత్రమే ఐదు రోజులు మొత్తానికి కూలిగా ఇస్తున్నారని గళం వినిపించారు. ఉపాధి వేతనం పొందడానికి నెలలపాటు ఎదురు చూడవలసి వస్తుందని వారి దీనావస్థను వివరించారు. గోకవరం మండలంలోని తంటికొండ గ్రామం ప్రజలు జగన్ ప్రభుత్వంలో పట్టాలు మాత్రమే స్థలాలు ఇవ్వలేదని వారి సమస్యను వివరించారు. గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో అస్సాగో పరిశ్రమ బాధితులు వారి గళం వినిపించారు . రైతులు ఎరువులు సమస్యను విత్తనాల సమస్యను గిట్టుబాటు ధర సమస్యను షర్మిలమ్మకు వివరించారు.ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ ఎం ఎం పల్లంరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం చట్టం చేయడానికి గల నాటి కరువు పరిస్థితులను, ప్రజలు వలసలు పోయే కఠినమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేయడం జరిగిందని, కొన్ని కోట్ల మంది గౌరవంగా ఆహారాన్ని సంపాదించుకునే అవకాశం ఈ చట్టం వల్ల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సాధ్యమైందని పల్లంరాజు అన్నారు.ప్రజల బాధ సాధకాలు విన్న షర్మిలమ్మ మాట్లాడుతూ దివంగత నేత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డకు మీరు ఇచ్చిన స్వాగతం అభిమానం నేను ఎన్నటికీ మరువలేనని కృతజ్ఞత భావం తెలియజేశారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలు
# చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యం

- కిర్లంపూడిలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి మార్చి 13:( మనం న్యూస్ ):** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ఉద్దేశమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో మండలంలోని ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. పలు సమస్యలపై వచ్చిన వినతులను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ‘కార్మేని సెల్వం’ టీజర్ విడుదల

సముద్రఖని ప్రధాన పాత్రలో, రామ్ చక్రి దర్శకత్వంలో పాత్వే ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ద్విభాషా చిత్రం ‘కార్మేని సెల్వం’. ఆధునిక సమాజంలో డబ్బు, కుటుంబ బంధాల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు టీజర్ ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఏప్రిల్ 3న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలోకి రానుంది. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అనే సముద్రఖని వాయిస్ ఓవర్ తో మొదలైన ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈఎంఐలు, క్రెడిట్ కార్డుల మోజు, క్రిప్టో పెట్టుబడులు, రాత్రికి రాత్రే ధనవంతులు కావాలనే అత్యాశ లాంటి సమకాలీన అంశాలను టీజర్ లో స్పష్టంగా చూపించారు. డబ్బు కోసం మనుషులు తీసుకునే నిర్ణయాలు, దాని చుట్టూ అల్లుకున్న కుటుంబ పరిస్థితులు కథలో కీలకం కానుందని అర్థమవుతోంది. లక్ష్మీ ప్రియా చంద్రమౌళితో సముద్రఖని కుటుంబ సన్నివేశాలు ఆకట్టుకోగా, గౌతమ్ వాసుదేవ్ మీనన్ పాత్రను గోప్యంగా ఉంచి క్యూరియాసిటీ పెంచారు. రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి అని చివర్లో వచ్చే డైలాగ్ ప్రేక్షకుల్లో ఆలోచన రేకెత్తిస్తోంది.

# అర్జున్ దాస్‌కి బ్రేకప్ అయ్యిందా?



తన గంభీరమైన గొంతు తోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడే అర్జున్ దాస్. తమిళ్ సహ తెలుగులో కూడా తనకి మంచి ఆదరణ ఉంది. అయితే ఇటీవల ఓజి సినిమాలో సాలిడ్ రోల్ దక్కించుకున్న తను ఇప్పుడు తమిళ్ లో బిజీగా ఉన్నాడు.

ఈ నేపథ్యంలో అర్జున్ దాస్ చేసిన ఓ లవ్ బ్రేకప్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నువ్ ఎవరినైనా అమితంగా ప్రేమిస్తే వాళ్ళు నిన్ను వదిలేస్తారు. అసలు ఎలా ఒకరు మూవ్ ఆన్ అవుతారు అంటూ తన ఇన్స్టాగ్రామ్ లో స్టోరీ పెట్టడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే నిజంగానే అర్జున్ దాస్ కి బ్రేకప్ అయ్యిందా లేక ఏదన్నా సినిమా ప్రమోషన్ కోసం ఇలా చేస్తున్నారా అంటూ మరికొన్ని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సో దీనిపై డైరెక్ట్ అర్జున్ దాస్ నుంచే ఓ క్లారిటీ రావాల్సి ఉంది.

# చిరంజీవికి దిల్ రాజు ఆహ్వానం



ప్రముఖ నటుడు చిరంజీవి ని టీఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు, టీఎఫ్‌డీసీ ఎండీ ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిశారు. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన్ను ఆహ్వానించారు. ఎన్టీఆర్ నేషనల్ అవార్డుకు చిరంజీవి ఎంపికైన సంగతి తెలిసిందే. ఉగాది సందర్భంగా ఈ పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నారు.

# పాకిస్తాన్ ప్లేయర్ వింత రనౌట్..



ఢాకా వేదికగా బంగ్లాదేశ్ తో జరుగుతున్న రెండో వన్డేలో పాకిస్తాన్ స్టార్ ప్లేయర్ సల్మాన్ అలీ అఘా వివాదస్పద రీతిలో రనౌటయ్యాడు. అతడు ఔటైన తీరు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన పాకిస్తాన్ కు ఓపెనర్లు మాజ్ సదాకత్(75), ఫర్హాన్(31) మంచి ఆరంభం ఇచ్చారు.

ఆ తర్వాత పాక్ వెంటవెంటే మూడు వికెట్లు కోల్పోయి బ్యాక్ ఫుట్ లోకి వెళ్లింది. ఈ క్రమంలో సీనియర్ బ్యాటర్లు సల్మాన్ అలీ అఘా(64), మహ్మద్ రిజ్వాన్(44) నిలకడగా ఆడి తమ జట్టును భారీ స్కోర్ దిశగా నడిపించారు. అయితే పాక్ ఇన్నింగ్స్ 39 ఓవర్ వేసిన మెహది హసన్ మిరాజ్ బౌలింగ్ లో సల్మాన్ అలీ ఊహించని విధంగా ఔటయ్యాడు.

ఆ ఓవర్ లో మెహదీ వేసిన నాలుగో బంతిని మహమ్మద్ రిజ్వాన్ స్ట్రెయిట్ షాట్ ఆడాడు. ఆ బంతి నాన్-స్ట్రైకర్ ఎండ్ లో ఉన్న సల్మాన్ అలీ అఘా బ్యాట్ కు తగిలింది. ఆ సమయంలోనే బౌలర్ మిరాజ్, సల్మాన్ ఒకరినొకరు ఢీకొన్నారు. అయితే బంతి 'డెడ్' అయిందని భావించిన సల్మాన్, దానిని చేత్తో తీసి బౌలర్ కు ఇవ్వబోయాడు. కానీ అదే సమయంలో బంతిని అందుకున్న మిరాజ్ స్టంప్స్ ను గిరాటేశాడు. వెంటనే రనౌట్ కు అప్పీల్ చేయగా ఫీల్ అంపైర్ లు థర్డ్ అంపైర్ కు రిఫర్ చేశారు. స్టంప్స్ కిందపడే సమయానికి సల్మాన్ క్రీజు బయట ఉండడంతో థర్డ్ అంపైర్ ఔట్ గా ప్రకటించాడు. సల్మాన్ అలీ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. గ్రౌండ్ లోనే తన గ్లౌవ్స్, హెల్మెట్ ను నేలకేసి కొట్టాడు.

అంతేకాకుండా బంగ్లా కెప్టెన్ మిరాజ్ తో పాటు వికెట్ కీపర్ లిట్టన్ దాస్ తో సల్మాన్ వాగ్వాదానికి దిగాడు. అంపైర్ లు జోక్యంతో చేసుకోవడంతో సల్మాన్ నిరాశతో మైదానాన్ని వీడాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

**రూల్స్ ఏమి చెబుతున్నాయి?**

బంతి లైవ్ లో ఉన్నప్పుడు బ్యాటర్ బంతిని బ్యాట్ తో కానీ చేతితో కానీ టచ్ చేయకూడదు. ఫీల్డర్ అనుమతి లేకుండా బ్యాటర్ కావాలని బంతిని తాకినా లేదా ఫీల్డర్ ను అడ్డుకున్నా ‘అబ్ స్ట్రాకింగ్ ది ఫీల్డ్’ గా పరిగణిస్తారు. ఒకవేళ మిరాజ్ స్టంప్స్ పడగొట్టకుండా.. ‘అబ్ స్ట్రాకింగ్ ది ఫీల్డ్’ అప్పీల్ చేసినా సల్మాన్ ఔటయ్యే వాడు. ఎందుకంటే అప్పటికే సల్మాన్ క్రీజుకు సుమారు ఒక అడుగు దూరంలో ఉండి, బంతిని బౌలర్ కు అందించడానికి ప్రయత్నించాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 47.3 ఓవర్లలో 274 పరుగులకు ఆలౌటైంది.

# శుభ్‌మన్‌కు ఉత్తమ క్రికెటర్ అవార్డు!



బీసీసీఐ వార్షిక ఉత్తమ క్రికెటర్ గా టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్ మన్ గిల్ ఎంపికయ్యాడు. అయితే అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. మార్చి 15న ఈ అవార్డుల కార్యక్రమం జరగనుంది. 2025లో శుభ్ మన్ టెస్టుల్లో 983 పరుగులు చేశాడు. ఒక్క ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్ లోనే అతడు 754 పరుగులు సాధించాడు. వన్డేల్లో 490 పరుగులు చేసిన శుభ్ మన్.. ఛాంపియన్స్ ట్రోఫీలో 188 పరుగులు సాధించి జట్టు విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. మొత్తంగా గతేడాది అన్ని ఫార్మాట్లు కలిపి ఈ భారత స్టార్ 1764 పరుగులు సాధించాడు. ఇందులో 7 సెంచరీలు, 3 అర్ధసెంచరీలు ఉన్నాయి. టీ20ల్లో రాణించకపోవడంతో ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ లో శుభ్ మన్ కు భారత జట్టులో చోటు దక్కలేదు. టీమ్ఇండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ కు కల్నల్ సీకే నాయుడు జీవిత కాల సాఫల్య అవార్డు లభించనుంది. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు ద్రవిడ్ కోచ్ గా ఉన్నాడు.

# బీసీసీఐ వీడియో అనలిస్టుపై నిషేధం

రంజీ ట్రోఫీ మ్యాచ్ లో ఫిక్సింగ్ చేసేందుకు ఆటగాడిని ప్రోత్సహించిన బీసీసీఐ వీడియో అనలిస్ట్ పై యాంటీ కరప్షన్ యూనిట్ చర్య తీసుకుంది. ఆంధ్ర క్రికెట్ జట్టు వీడియో అనలిస్ట్ రాజా రెడ్డిపై నిషేధం విధిస్తున్నట్లు బోర్డు అంబుడ్స్ మన్ ప్రకటించాడు. రెండేళ్ల క్రితం జరిగిన ఈ ఘటనపై బోర్డు విచారణ పూర్తి చేసింది. 2023-24 సీజన్ లో భాగంగా ఇండోర్ లో మధ్యప్రదేశ్ తో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది.

ఈ మ్యాచ్ లో ఆంధ్ర ఆటగాడు గిరినాథ్ రెడ్డిని ఫిక్సింగ్ చేసేందుకు రాజారెడ్డి ప్రోత్సహించాడు. దాంతో ఈ విషయాన్ని అతను వెంటనే టీమ్ మేనేజర్ జుగల్ కిషోర్ కు తెలియజేశాడు. అనంతరం దీనిపై రాజారెడ్డి వాట్సప్ తదితర సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుంటూ విచారణ చేపట్టిన యాంటీ కరప్షన్ యూనిట్ తమ నివేదికను అందించింది.

# వెస్టిండీస్ స్టార్ సంచలన నిర్ణయం



వెస్టిండీస్ స్టార్ స్పిన్నర్ గుడకేశ్ మోతీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ 2026 నుంచి వైదొలిగాడు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత మోతీ విండీస్ జట్టుతో పాటు పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా వారం రోజుల పాటు భారత్ లో చిక్కుకుపోయాడు. ఇప్పుడు మరోసారి ఆసియాకు ప్రయాణించి రిస్క్ తీసుకోడదని అతడు భావించినట్లు సమాచారం. ఈ ఏడాది పీఎస్ఎల్ సీజన్ లో మోతీ లాహోర్ ఖలందర్స్ కు ప్రాతినిథ్యం వహించాల్సి ఉండేది. కానీ ఇప్పుడు అతడు గైర్హాజరీలో శ్రీలంక లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ దునిత్ వెల్లలాగేను లాహోర్ తమ జట్టులోకి తీసుకుంది.

మోతీతో పాటు జింబాబ్వే బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ పాకిస్తాన్ సూపర్ లీగ్ నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతడు ఐపీఎల్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో ఒప్పందం కుదుర్చుకునే అవకాశముంది. కాగా ఈ ఏడాది పీఎస్ఎల్ సీజన్ మార్చి 26 నుంచి ప్రారంభం కానుంది. లాహోర్ ఖలందర్స్ కెప్టెన్ గా షాహీన్ అఫ్రిది వ్యవహరించనున్నాడు.

# నాని నెక్స్ట్‌పై క్రేజీ బజ్!



నాచురల్ స్టార్ నాని ఇప్పుడు చేస్తున్న ది ప్యారడైజ్ సినిమాతో నెక్స్ట్ లెవెల్ కి వెళుతున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా తర్వాత మరింత క్రేజీ లైనప్ ని నాని సిద్ధం చేసుకున్నాడు. వీటిలో దర్శకుడు సుజీత్ తో ‘బ్లడీ రోమియో’ అనే భారీ చిత్రం చేయనున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత తదుపరి సినిమా కూడా లాక్ అయిపోయినట్టు ఇప్పుడు వస్తుంది. ఈ కాంబినేషన్ కూడా ఒక ఊహించని కలయికే అన్నట్టు తెలుస్తుంది. ఈసారి నాని దర్శకుడు వెంకీ అట్లూరితో సినిమా చేయనున్నట్టు టాక్. ఆల్రెడీ నాని కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టు తెలుస్తుంది. అలాగే ఈ చిత్రాన్ని ఇప్పుడు వెంకీతో వరుసగా సినిమాలు చేస్తున్న యువ నిర్మాత సూర్య దేవర నాగవంశీ కాంబినేషన్ లో దీనినీ లాక్ చేసినట్టు టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ బయటకి రావాల్సి ఉంది.

# ఆశను కోల్పోవద్దు.. - హన్సిక



నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు. విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం ‘చార్దీ కలా..’ అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం.

2022 డిసెంబర్ లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని ‘లవ్ షాదీ డ్రామా’ అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్ గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది.

# నేను వంట చేస్తే శోభిత రుచి చూసి చెబుతుంది - నాగచైతన్య



నాగచైతన్య అంటే కేవలం హీరోగానే చాలా మందికి తెలుసు. కానీ, ఆయన మల్టీ టాలెంటెడ్. లాక్ డౌన్ సమయంలో క్లౌడ్ కిచెన్ మెనూలను డిజైన్ చేసిన వారిలో ఒకరు. రేస్ ట్రాక్ పై రయ్ రయ్ మంటూ దూసుకెళ్లగలరు. దక్షిణాదిలో అత్యంత అధునాత సౌండ్ మిక్సింగ్ స్టూడియోను నెలకొల్పడంతో కీలక పాత్ర పోషించారు. సినిమా కోసం ఏదైనా చేయడానికి సిద్ధమంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. చాలా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**కరోనా అన్నింటినీ మార్చేసింది..**

‘‘నేను క్లౌడ్ కిచెన్ ఏర్పాటు చేయడానికి షోయూ స్ఫూర్తి. జపనీస్ వంటకాలు నాకెంతో నచ్చుతాయి. నేను ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా జపనీస్ వంటకాలు మొదట రుచి చూడటానికి ఇష్టపడతా. ఆ రుచి హైదరాబాద్ వాసులకు అందించాలనుకున్నా. ఓపెన్ రెస్టారంట్ గా ప్రారంభించాలన్న ఆలోచన ఉండేది. కానీ, కరోనా అన్నింటినీ మార్చేసింది. అప్పుడు మార్కెట్ లో క్లౌడ్ కిచెన్ కు చాలా అవకాశం ఉందనిపించింది. రెస్టారంట్ లో ప్లేట్ లో పెడితే, క్లౌడ్ కిచెన్ లో ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి పంపిస్తారు. ఇక్కడ ఏదీ కనిపించదు. కేవలం ప్యాకెట్ మాత్రమే డోర్ డెలివరీ అవుతుంది. ఈ ఆహారం విషయంలో ఎలాంటి పొరబాటు జరగకూడదు. వినియోగదారులకు పంపే ముందు అన్ని రకాలుగా పరీక్షించి పంపిస్తాం’’ అని అన్నారు.

**నాన్నకు పిజ్జాలు ఇష్టం..**

ఖాళీ సమయంలో ఇంటి దగ్గర తాను కొత్త కొత్త వంటకాలను ప్రయత్నిస్తూ ఉంటానని నాగచైతన్య చెప్పుకొచ్చారు. వాటిని తన సతీమణి శోభిత మొదట రుచి చూసి, ఫీడ్ బ్యాక్ ఇస్తారని తెలిపారు. దానిని బట్టే కొత్త మెనూ సిద్ధమవుతుందన్నారు. ఈ విషయంలో తన కుటుంబ సహకారాన్ని మర్చిపోలేనన్నారు. తన తండ్రి నాగార్జునకు పిజ్జాలు అంటే ఇష్టమని, ఆదివారం స్కూజీ నుంచి కొత్తరకం పిజ్జాలు తెప్పించుకుని మరీ తింటారని నవ్వుతూ చెప్పారు.

**ఇంతకుముందెప్పుడూ చూడని అంశం..**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ‘తండేల్’లో నటనకు గానూ ఉత్తమ నటుడు అవార్డుకు ఎంపికవడంపై నాగచైతన్య సంతోషం వ్యక్తం చేశారు. ‘‘తండేల్’ నా హృదయానికి చాలా దగ్గరైన కథ. అది నిజంగా సాహసవంతమైన ప్రయాణం. మనం నిజంగా కష్టపడితే గుర్తింపు తప్పకుండా వస్తుంది. అలా వచ్చింది జీవితాంతం ఉత్సాహాన్ని ఇస్తూనే ఉంటుంది’’ అని అన్నారు. ప్రస్తుతం కార్తిక్ దండు దర్శకత్వంలో నటిస్తున్న ‘వృషకర్మ’ లార్జర్ దేన్ లైఫ్ కథ అని నాగచైతన్య తెలిపారు. చివరి 25 నిమిషాలు ప్రేక్షకుడిని మరో ప్రపంచానికి తీసుకెళ్తుందన్నారు. ఇండియన్ సినిమా చరిత్రలో ఇంతకుముందెన్నడూ చూడని సరికొత్త అంశాన్ని చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘దూత2’ ప్రస్తుతం స్క్రిప్ట్ లో దశలో ఉన్నట్లు వెల్లడించారు.



# ఎంజీఆర్‌పై కాంట్రవర్సీ కామెంట్స్‌పై నట కిరీటి క్షమాపణ!

మన టాలీవుడ్ దిగ్గజ నటుల్లో ఒకరైన నట కిరీటి రాజేంద్రప్రసాద్ ఈ మధ్య కాలంలో పలు కాంట్రవర్సీ లలో కూడా కనిపిస్తున్నారు. తాజాగా తమిళ దిగ్గజ నటుడు ఎం జి ఆర్ పై ఓ సినిమా ఈవెంట్ లో చేసిన కామెంట్స్ తీవ్ర వివాదానికి దారి తీశాయి. తెలుగు సినిమా నటుడు కాంతారావు గారి హయాంలో ఎం జి ఆర్ పరిస్థితిపై పలు షాకింగ్ కామెంట్స్ చేయడం కోలీవుడ్ ఆడియెన్స్ ని హర్ట్ చేసింది.

దీనితో విశాల్, నాజర్ లాంటి నటులు కూడా రాజేంద్రప్రసాద్ కామెంట్స్ ని ఖండించారు. ఇక ఈ వివాదంపై రాజేంద్రప్రసాద్ లేటెస్ట్ గా ఓ వీడియో విడుదల చేసి తను ఎం జి ఆర్ పై చేసిన కామెంట్స్ ని వెనక్కి తీసుకుంటున్నాను అని అలాగే ఇక ముందు కూడా ఆచితూచి వ్యవహరిస్తాను అని క్షమాపణలు కోరారు. దీనితో తన లేటెస్ట్ క్లారిటీ వైరల్ గా మారింది. వీటితో ఈ వివాదానికి తెరపడింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151,
And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.